
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
సోమవారం, 14 జూలై 2025

భక్తులతో భద్రాద్రి కిటకిట

- రామయ్యకు అభిషేకం, నిత్య కల్యాణం
- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు, తెల్లం, రాగమయి, ఎస్పీ

6



సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతూ వస్తోంది. చిన్న చిన్న విషయాలకే ఘర్షణలు, ఇతరులపై కక్షలు పెంచుకుని దాడులు, ప్రతిదాడులకు దిగుతున్నారు. ఈ క్రమంలో మనిషి ప్రాణాలు తీసే వరకు ఆయా అంశాలు దారి తీస్తున్నాయి. ఇలా ఒకటి కాదు రెండు ఎన్నో రకాల నేరాలకు సంబంధించి కేసులు నమోదు చేయడం, నమోదైన కేసులను ఛేదించడం ఒక ఎత్తయితే.. ఆయా కేసులకు సంబంధించి నిందితులకు శిక్షపడేలా ఆధారాలు సేకరించి అభియోగపత్రాలు దాఖలు చేయడం పోలీసులకు పెద్ద టాస్క్‌గా ఉంటుంది. అలాంటి కేసుల్లో ఇటీవల కాలంలో ఖమ్మం జిల్లా పోలీసులు సక్సెస్ అవుతున్నట్టుగా తెలుస్తోంది. తక్కువ వ్యవధిలోనే నేరస్థులకు కచ్చితమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటుండటంతో.. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో శిక్షలు గణనీయంగా పెరుగుతున్నాయి.



పర్‌ఫెక్షన్‌తో.. కన్విక్షన్

- గణనీయంగా పెరుగుతున్న శిక్షలు
- ఈ ఏడాది ఇప్పటికే జిల్లాలో 11మందికి జీవితఖైదు
- పోక్సో, హత్య కేసుల్లో వెలువడిన తీర్పులు
- అభియోగపత్రాల దాఖలులో సక్సెస్ అవుతున్న పోలీసులు

ఖమ్మం, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వాటిని క్షుణ్ణంగా పరిశీలించి కేసులు నమోదు చేస్తున్న పోలీసు అధికారులు.. ఆ తర్వాత నిర్వహించే ప్రక్రియలే నేరస్థులకు శిక్ష పడటంతో కీలకపాత్ర వహిస్తాయి. సరైన పద్ధతి (పర్‌ఫెక్షన్)లో కేసు విచారణ కొనసాగించడంతో పాటు, కేసు ఛేదించిన అనంతరం నిందితులకు కేసుకు ఉన్న సంబంధాన్ని వివరిస్తూ, దానికి తగిన ఆధారాలు సేకరించి కోర్టులో చార్జిషీట్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. అలా చేసిన వాటిల్లో ఇటీవల కాలంలో అత్యధిక సంఖ్యలో శిక్షలు (కన్విక్షన్) పడుతున్నట్టుగా తెలుస్తోంది. దానికి ఈ ఏడాది కాలంలో ఇప్పటివరకు పడిన శిక్షలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. గడిచిన ఐదేళ్లలో 2022లో అత్యధికంగా తొమ్మిది మందికి జీవితఖైదు ఖరారైంది. ఆ తర్వాత అంతటిస్థాయిలో తీర్పులు వెలువడలేదు. గతంలో కంటే భిన్నంగా ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు సుమారు ఆరు కేసుల్లో 11మందికి జీవితఖైదు విధిస్తూ కోర్టులు తీర్పు చెప్పడం పోలీసు శాఖ పనితీరు ప్రతిభను పెంచుతున్నాయి. అంతేకాదు ఈ ఏడాది ప్రారంభం నుంచి పడిన శిక్షలకు సంబంధించి కేసులు నమోదైన రెండు, మూడేళ్ల కాలంలోనే శిక్షలు ఖరారవడంతో శాఖకు అభినందనలు వెలువడుతున్నాయి.

'పోక్సో' కేసులే అధికం...

మహిళలకు సంబంధించి ఎంత కఠిన చట్టాలు అవలంబిస్తున్నా.. కొందరు ఎమృగాళ్లలో మార్పులు మాత్రం రావడంలేదు. అభం శుభం తెలియని చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడుతూనే ఉన్నారు. ఈ ఏడాదిలో జీవిత ఖైదు విధిస్తూ తీర్పులు వెలువడిన కేసుల్లో పోక్సో కేసులే అధికంగా ఉన్నాయి. ఒకటి రెండు హత్య కేసులు మినహా మిగిలిన కేసులన్నీ పోక్సో కేసులు కావడం గమనార్హం. మిగిలిన కేసులకు సంబంధించి అంత పెద్ద మొత్తంలో శిక్షలు పడినట్టు కనిపించడం లేదు. కాగా 2021 నుంచి 2024 వరకు పోలీసు శాఖకు సంబంధించి మొత్తం 17,617 కేసులు కోర్టుల్లో డిస్పోజ్ కాగా.. వాటిల్లో 9,005 కేసుల్లో శిక్షలు పడ్డాయి. మరో 4,709 కేసుల్లో రాజీ జరిగింది. ఇక ఆయా సంవత్సరాల్లో మొత్తం 19 మందికి జీవిత ఖైదు పడగా, 10 మందికి 20 ఏళ్లు, 11మందికి పదేళ్లు, ఏడుగురికి ఐదేళ్ల జైలు శిక్షలు పడ్డాయి. ఈ ఏడాదిలో శిక్షలు పడిన కేసుల్లో ఆరు కేసుల్లో జీవిత ఖైదు విధించగా, ఒక కేసులో 20ఏళ్ల జైలు శిక్ష, మరో కేసులో ఏడేళ్లు, రెండు కేసుల్లో మూడేళ్ల శిక్ష విధిస్తూ తీర్పులు వెలువడ్డాయి. కాగా మిగిలిన (మిగతా 6వ పేజీలో)

సంవత్సరం	డిస్పోజ్ కేసులు	శిక్షపడినవి	రాజీపడినవి	జీవితఖైదు	20ఏళ్లు	10ఏళ్లు	ఐదేళ్లు
2021	5368	2973	1763	08	01	05	01
2022	4309	2365	1043	09	03	04	02
2023	3542	1665	784	00	02	01	02
2024	4398	2002	1119	02	04	01	02



నిర్మాణం పూర్తి చేసుకున్న క్వార్టర్లు

సింగరేణి ఉద్యోగులకు.. కొత్త క్వార్టర్స్

- రూ.354కోట్లతో 643 నివాసాలను నిర్మిస్తున్న యాజమాన్యం
- కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాల జనరల్ మేనేజర్ కార్యాలయాల పనులు పూర్తి

6



శంఖారావం సభలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

వచ్చేది బీసీ రాజ్యమే..

- రాజ్యాధికారం కోసం ఢిల్లీ వరకు ఉద్యమిస్తాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్
- భద్రాచలంలో సమర శంఖారావం సభ

6



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలకపాత్ర

- వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

6

పాలేరు నుంచి నీటి విడుదల నేడు

- ఆయకట్టుకు వదలనున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- 2.55లక్షల ఎకరాలకు అందనున్న సాగునీరు

కూసుమంచి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ రెండోజోన్‌ పరిధిలో ఉన్న 2.55లక్షల ఎకరాల ఖమ్మం జిల్లా ఆయకట్టుకు సోమవారం పాలేరు నుంచి సాగర్ నీటిని విడుదల చేయనున్నారు. ఉదయం 9గంటలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుండగా.. ఇందుకోసం అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. కృష్ణా ఎగువ పరివాహకం నుంచి ఆశించిన మేర వరద వస్తుండటంతో.. మరికొన్ని రోజుల్లో నాగార్జున ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండే అవకాశం కనిపిస్తోంది. ఇదే సమయంలో పాలేరు జలాశయం 23 అడుగుల గరిష్ఠ నీటిమట్టానికి గాను 20.5 అడుగుల నీరుండంతో పాటు.. పాలేరు జలాశయం సమీపంలో 132 కిలోమీటరు వద్ద జరుగుతున్న యూటీ పనులు దాదాపు పూర్తికావొచ్చాయి. దీంతో తొలుత 20తేదీనుంచి నీరు విడుదల చేయాలని భావించినా.. పాలేరులో నీరు సమృద్ధిగా ఉండటం, మున్ముందు నాగార్జున సాగర్ నుంచి నీరొచ్చే అవకాశాలు పుష్కలంగా ఉండటం, యూటీ పనులు 90శాతం వరకు పూర్తికావడంతో.. ముందుగానే నీరు విడుదల చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవు. దాంతో అనుకున్న తేదీకంటే ముందే నారుమడుల పెంపకం, పలు చోట్ల ఎంగుతున్న నారుమడులు, కరివేద వరి పంటలను కాపాడేందుకు నీటిని ఇవ్వాలని భావించారు. దాంతో ఆదివారం సాయంత్రం యూటీ పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారమే నీటిని విడుదల చేయాలని అధికారులు ఆదేశించారు. దీంతో అనుకున్న సమయానికి వారం ముందుగానే నీటి విడుదలకు అవకాశం వచ్చింది.



యూటీ పనులు పరిశీలించిన మంత్రి పొంగులేటి

పాలేరు వద్ద ఎడమకాలువపై జరుగుతున్న యూటీ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం కలెక్టర్ అనుదీప్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి ఆదివారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి ఆరా తీశారు. పనులు తుదిదశలో ఉన్నాయని, వానాకాలం సాగుకు నీటివిడుదల చేయొచ్చని నీటిపారుదల శాఖ అధికారులు మంత్రికి చెప్పడంతో అందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. సోమవారం ఉదయం నీటి విడుదల కార్యక్రమానికి తనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరవుతారని పొంగులేటి తెలిపారు. దీంతో ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలకు నీరందుతుందని, వానాకాలం దృష్టిలో పెట్టుకుని రైతులకు ఇబ్బందులు కలగకుండా గడువులోపు యూటీ పనులు పూర్తిచేసినట్టు వివరించారు.



తగ్గుతున్న గోదావరి నీటిమట్టం

- 30.6 అడుగులకు చేరిక

6

గిరిజనులకు మెరుగైన వైద్యసేవలందించండి

- డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్

7

సహజీవనం చేస్తున్న వ్యక్తే కాలయముడు

- రూ.లక్ష సుపారీ ఇచ్చి ప్రియురాలిని హతమార్చిన వైనం
- కొణిజర్ల మండలం విక్రంనగర్‌లో కలకలం

7

'ఆత్మరక్షణ'.. మిథ్యేనా?

- రాష్ట్ర ఉన్నత విద్యా కోర్సుల్లో స్పోర్ట్స్ కోటా నుంచి కరాటే తొలగింపు
- క్రీడాకారులు, బాలికల్లో ఆత్మరక్షణ విద్యపై సన్నగిల్లుతున్న ఆశలు
- కొత్త క్రీడా పాలసీలో ఈ క్రీడను చేర్చాలని డిమాండ్



ఖమ్మం స్పోర్ట్స్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): కరాటే.. ఆత్మరక్షణ విద్య. శత్రువుల బారి నుంచి తమను తాము రక్షించుకోవడానికి నేర్చుకునే క్రీడ. అమ్మాయిలు ఆకతాయిల నుంచి ఎదురయ్యే అనూహ్య ప్రమాదాలను తప్పించుకోవడానికి ఈ విద్యను నేర్చుకోవడం ఎంతో అవసరం. ఆత్మరక్షణతో పాటు శారీరక ధృడత్వం, మానసిక పరిపక్వతకు ఇది దోహదపడుతుంది. అలాంటి క్రీడను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కొత్త క్రీడా పాలసీ రూపకల్పనలో భాగంగా ఉన్నత విద్యను అభ్యసించడానికి అవసరమయ్యే స్పోర్ట్స్ కోటాలో నుంచి తప్పించింది. దీంతో కరాటే క్రీడాకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గతంలో ఎన్నో సంవత్సరాలుగా క్రీడా కోటాపై ఎంతో ఆశతో ఉన్న కరాటే క్రీడాకారుల ఆశలు అడియాశలయ్యాయి.

స్పోర్ట్స్ కోటా నుంచి కరాటే తొలగింపు


రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డాక్టర్ ప్రొఫెషనల్స్, అగ్రికల్చర్, ఐటీ, ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్య సీట్ల కేటాయింపు కోటాలో సుమారు 31విభాగాల క్రీడలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని, స్పోర్ట్స్ కోటా కింద సీట్లు కేటాయించాలని జీవో విడుదల చేసింది. అంతే కాకుండా ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగ అవకాశాల్లో కూడా క్రీడా కోటాలో కరాటేను చేర్చలేదు. ప్రస్తుతం విశ్వవ్యాప్తంగా ఆదరణ పొందిన క్రీడల్లో ఒకటైన కరాటేను పాలకులు ఆదరించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా నూతన క్రీడా పాలసీలో భాగంగా అంతగా ఉనికిలో లేని ఫెన్సింగ్, కానోయింగ్ అండ్ కాయాకింగ్ తదితర క్రీడాంశాలకు అవకాశం ఇచ్చారని, ఎంతో అవసరమైన కీలకమైన కరాటేను కోటాలో చేర్చకపోవడమేంటని కరాటే క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కరాటేపై విద్యార్థినుల్లో సన్నగిల్లుతున్న ఆశలు

ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలకు ఆత్మరక్షణ విద్యను ఉచితంగా శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఏటా ప్రత్యేకంగా నిధులు కేటాయించి.. నిష్ణాతులైన కరాటే మాస్టర్లతో తర్ఫీదునిస్తోంది. జిల్లాలో గతేడాది 120కి పైగా పాఠశాలలో 3 నెలల కాలపరిమితి కలిగిన కరాటే శిక్షణను అందించారు. కాగా అలాంటి కరాటే క్రీడను ప్రభుత్వం మారుమూల గ్రామాలకు పరిచయం చేసి, జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చూపుతున్నా కూడా క్రీడా కోటాలో అవకాశం లేక పోవడమేంటని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇటీవలి కాలంలో కరటే తర్ఫీదు పొందే వారి సంఖ్య రోజురోజుకూ గణనీయంగా తగ్గుతూ వస్తోందని కరాటే శిక్షకులు వాపోతున్నారు.

స్పోర్ట్స్ కోటాలో కరాటేను చేర్చాలి

జి.రాము, అడ్వకేట్, కరాటే మాస్టర్



ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, ఉన్నత విద్య అభ్యసించేందుకుగాను అవకాశాల్లో స్పోర్ట్స్ కోటాలో కరాటేను చేర్చాలి. స్పోర్ట్స్ కోటాలో కరాటే ఉంటుందనే కరాటే తర్ఫీదుకు క్రీడాకారులను తమ తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. ఉనికిలో లేని క్రీడలను వదిలేసి ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ ఉన్న కరాటేను వదిలేయడం సరి కాదు. ఇతర రాష్ట్రాల్లో క్రీడా కోటాలో అమలులో ఉన్న కరాటే మన రాష్ట్రంలో లేక పోవడం బాధాకరం.

అందంతో పాటు.. ఆదాయం

- నగరంలో వక్కమొక్కల పెంపకం
- డివైడర్ల మధ్య, రెండెకరాల స్థలంలో నాటుతున్న అధికారులు
- రాష్ట్రంలోనే మోడల్‌గా మారిన ఖమ్మం
- వక్క ఉద్యాన పరిశోధన క్షేత్రంగా మార్చేందుకు చర్యలు



డివైడర్ల మధ్య వక్క మొక్కలు నాటుతున్న దృశ్యం

ఖమ్మం కార్పొరేషన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): వన మహోత్సవం అంటే ఏవో ఒక మొక్కలను నాటి నీళ్లు పోసి చేతులు దులుపుకోవటం కాదని నిరూపించారు ఖమ్మం నగర పాలక సంస్థ అధికారులు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనే ఏ నగర పాలక సంస్థ, మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేయని విధంగా వినూత్నంగా అందంతో పాటు ఆదాయ వనరుగా ఉండే వక్క మొక్కల పెంపకానికి ఖమ్మం నగరంలోనే శ్రీకారం జరిగింది. అంతేకాదు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మంనగరంలోని వైఎస్ఆర్ నగర్‌లోని వక్క మొక్కల ఉద్యాన క్షేత్రం త్వరలో వక్క పరిశోధన క్షేత్రంగా రైతులకు అందుబాటులో ఉండబోతోంది.

రెండెకరాల్లో ఉద్యానవనం

తొలుత ఖమ్మం నగరంలో డివైడర్ల మధ్య వక్క మొక్కలను నాటారు. ముస్తాఫానగర్ నుంచి ధంసలాపురం ఫ్లై ఓవర్ వరకు, పాత బస్టాండ్ నుంచి జడ్పీ సెంటర్ వరకు వక్క మొక్కలను నాటటంతో స్థానికంగా ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది. దీంతో నగర వ్యాప్తంగా డివైడర్లలో 400కు పైగా వక్క మొక్కలను నాటారు. తర్వాత వైఎస్ఆర్ నగర్‌లో రెండెకరాల స్థలంలో 800 మొక్కలు నాటారు. దీంతో అది వక్క మొక్కల ఉద్యాన కేంద్రంగా మారబోతోంది. రాబోయే ఐదేళ్ల కాలంలో వక్కలతో పాటు వక్క ఆకుల అమ్మకాల ద్వారా ఆదాయం వస్తుంది. వక్క మొక్కలు చూసేందుకు అందంగా పర్యావరణానికి ప్రయోజనకరంగా ఉంటాయని కేఎంసీ ఉద్యాన శాఖ అధికారి బెల్లం రాధిక పేర్కొంటున్నారు. భవిష్యత్‌లో ఆదాయమొచ్చే మొక్కలను పెంచేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు.

నాడు కూలీ.. నేడు ప్రిన్సిపాల్



ఈ సత్యప్రకాష్ అందరికీ ఆదర్శం

మణుగూరుటౌన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): బాల్యం నుంచి కూలి పనులు చేసుకుంటూ చదివి ఉద్యోగాన్ని సాధించి పేదరికాన్ని తొలగించుకున్నాడు. అంతేకాదు.. సమాజానికి ఉపయోగపడే సేవలు చేస్తూ మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నాడు సత్యప్రకాష్. ఈయన తల్లిదండ్రులు వీరయ్య, నాగమ్మ. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉద్యోగ పోరాటంలో విజయం సాధించాడు.

సమకాలిన అధ్యాపకుల మనస్తత్వం ఆయనకు మింగుడు పడదు. విద్యాప్రమాణాలు పెంచేందుకు నిరంతరం శ్రమిస్తూ తన జీవితాన్ని విద్యార్థులకు అంకితం చేసిన నల్లగట్ల సత్యప్రకాష్ వంటి ఆచార్యుల వల్లే అధ్యాపక వృత్తికి ఉన్న ఔనత్యం నేటికీ చెక్కుచెదరకుండా ఉంది. 23ఏళ్లుగా అధ్యాపక వృత్తిలో ఉండి తన చేతుల మీదుగా ఎందరో డాక్టర్లు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, ఉపాధ్యాయులను సమాజానికి అందించారు.

2002లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా ఉద్యోగం సాధించాడు. బదిలీపై అక్కడి నుంచి 2005లో భద్రాద్రి జిల్లా పినపాక జూనియర్ కాలేజీకి బదిలీ అయ్యారు. అక్కడి నుంచి 2012లో మణుగూరు, 2018లో అశ్వాపురం కాలేజీకి బదిలీ అయ్యారు. అక్కడ ప్రిన్సిపాల్‌గా ఉద్యోగోన్నతి పొందారు. తను బోధించే కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లో ఉత్తమ విద్యను బోధిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధించారు. క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో తర్ఫీదునిచ్చి, జిల్లా రాష్ట్రస్థాయి గుర్తింపును పొందారు. అశ్వాపురం కళాశాలలో నాగ అక్షయ విద్యార్థి ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. నాటి కలెక్టర్ అనుదీప్ విద్యార్థిని సన్మానిస్తూ సత్యప్రకాష్‌ను అభినందించారు. భద్రాచలం బీపీఎల్ వారి సహకారంతో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించారు.

సామాజిక సేవలో..

అశ్వాపురంలో 2008లో సన్మార్గ్ అనే స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి దివ్యాంగులకు సేవలందించడం ఆరంభించారు. తన సొంత ఖర్చులతో దివ్యాంగులకు వృత్తి విద్యాశిక్షణతో పాటు ఉచిత వసతి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 2016 వరకు ఈ శిక్షణ కార్యక్రమాలు కొనసాగాయి. దివ్యాంగులకు వివిధ వృత్తి విద్యాకోర్సులు, ఇస్తరాకుల తయారీ, కంప్యూటర్ కోర్సులు, సెల్‌ఫోన్ మెకానిజం, ఇటాలియన్ లేస్ మేకింగ్, కొవ్వొత్తుల తయారీ తదితర వృత్తుల్లో ఏడాది పాటు శిక్షణ ఇప్పించారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపారు. దివ్యాంగులు ఆర్థికంగా నిలబడటంతో వారికి వివాహాలు కూడా అయ్యాయి. అశ్వాపురంలో 2016లో రూ.35లక్షలతో సాయిబాబా ఆలయాన్ని నిర్మించారు. ప్రతి గురువారం 100మందికి అన్నదానం నిర్వహిస్తున్నారు.

కుటుంబ నేపథ్యం...

సత్యప్రకాష్‌కు ముగ్గురు సంతానం. భార్య గృహిణి పెద్దబ్బాయి సిద్దిపేట ప్రభుత్వ కాలేజీలో ఎండీ చదువుతున్నాడు. రెండో వాడు విజయ్ ప్రకాష్ సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నాడు. కుమార్తె గాయత్రీ బిందు ఎంటెక్ చదువుతోంది.



శిక్షణ పొందుతున్న దివ్యాంగురాలు



నాటి భద్రాద్రి కలెక్టర్ నుంచి ప్రసంశలు (ఫైల్)

డివైడర్ మధ్యలో మొక్కలు నాటండి

మునిసిపాలిటీ సిబ్బందికి మంత్రి తుమ్మల ఆదేశం

అశ్వారావుపేట రూరల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేటలోని సత్తుపల్లి, భద్రాచలం, జంగారెడ్డిగూడెం మార్గాల్లో నిర్మిస్తున్న డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మండలంలోని గంగారం సమీపంలో గల వ్యవసాయ క్షేత్రానికి ఆదివారం ఉదయం వెళ్లారు. వ్యవసాయక్షేత్రం నుంచి తిరిగి స్వగ్రామం గండుగుపల్లి వెళుతూ రోడ్డు పక్కన కొద్దిసేపు ఆగారు. రహదారి పక్కన పనులు చేస్తున్న మునిసిపాలిటీ సిబ్బందితో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య పనులు చేయాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో డివైడర్ల మధ్యలో మొక్కలు నాటితే ఏపుగా పెరుగుతాయని తెలిపారు. ఈవిషయమై మునిసిపల్ కమిషనర్‌తో మాట్లాడతానని చెప్పి తన నివాసానికి వెళ్లారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

తగ్గుతున్న గోదావరి నీటిమట్టం



బురదమయంగా ఉన్న స్నానఘట్టాలు

భద్రాచలం, జూలై 13 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం గత 36గంటలుగా తగ్గుతోంది. శనివారం 41.3 అడుగుల నీటిమట్టం భద్రాచలం వద్ద నమోదైన అనంతరం కొద్దిసేపు నిలకడగా ఉన్న గోదావరి ఆదివారం సాయంత్రం 6 గంటలకు 30.6 అడుగులకు తగ్గింది. ఇదిలా ఉండగా గత మూడు రోజులుగా నీట మునిగిన స్నానఘట్టాల వద్ద నుంచి వరద నీరు తొలగడంతో ఒండ్రు మట్టితో స్నానఘట్టాలు దర్శనమిచ్చాయి. వాటిని అగ్నిమాపక శాఖ, పంచాయతీ సిబ్బంది త్వరితగతిన శుభ్రం చేయాలని భక్తులు కోరుతున్నారు.

భక్తులతో భద్రాద్రి కిటకిట

- రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం
- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు, తెల్లం, రాగమయి, ఎస్పీ

భద్రాచలం, జూలై 13 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం కావడంతో క్యూలైన్లు ఉదయం వేళ భక్తులతో నిండిపోయాయి. అలాగే స్వామి వారికి ఆర్జిత సేవలో భాగంగా ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన, నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

అదేవిధంగా రామయ్యను భద్రాచలం, సత్తుపల్లి ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావు, మట్టా రాగమయి, భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అలాగే ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొనగా వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేసి దేవస్థానం తరపున జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా, పట్టణ సీఐ నాగరాజు, ఎస్‌ఐలు గంజి స్వప్న, రామకృష్ణ పాల్గొన్నారు.

గోటి తలంబ్రాల వడ్లకు పూజలు

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి కల్యాణంలో సమర్పించే గోటి తలంబ్రాల కోసం వడ్లను రామయ్య సన్నిధిలోకి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి శ్రీరామదాసు భక్తమండలికి చెందిన సభ్యులు భక్తిప్రపత్తులతో వడ్లను తీసుకువచ్చి గిరి ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం ఆలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వడ్లను శ్రీరామదాసు తిరుపతి, తిరుపతమ్మ వారి సొంత క్షేత్రంలో పూజలు నిర్వహించి ప్రతి ఏటా పండిస్తారు. ఇలా పండించిన వడ్లను భక్తుల సహకారంతో ఒలిచి భద్రాద్రిలో ప్రతి ఏటా నిర్వహించే శ్రీరామనవమి కల్యాణానికి వాటిని సమర్పిస్తారు. ఇందులో భాగంగా ఆదివారం స్వామి వారి సన్నిధిలో పంటకు వినియోగించే విత్తనపు వడ్లకు ఆలయ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు సాయిబాబా, సీసీ శ్రీనివాసరెడ్డి, భక్తరామదాసు వారసుడు కంచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రామాలయంలో భక్తుల రద్దీ



ఆలయంలో ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, మట్టా రాగమయి, ఎస్పీ రోహిత్‌రాజు

ఇందిరమ్మ ఇళ్లు గిరిజనేతరులుకు ఇస్తే

కూల్చేస్తాం..

- ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తాం
- ఏఎస్పీ సమావేశంలో రాష్ట్ర నాయకులు



సమావేశం అనంతరం నిరసన తెలుపుతున్న ఆదివాసీ నాయకులు

భద్రాచలం, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్లు గిరిజనేతరులకు కేటాయిస్తే ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) ఆధ్వర్యంలో వాటిని కూల్చడానికి వెనుకాడబోమని ఆ సంఘం రాష్ట్ర నాయకులు హెచ్చరించారు.అంతేకాదు ఆదివాసీ ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించి వారి కార్యక్రమాలను అడ్డుకుంటామన్నారు.భద్రాచలంలో ఆదివారం జరిగిన ఏఎస్పీ జిల్లా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి ఈసాల సురేష్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీలో కాంగ్రెస్ ప్రభుత్వం 33జీవో ద్వారా 1/70 చట్టాన్ని నీరు కార్చే విధానం మానుకోవాలన్నారు. ఏజెన్సీలో గిరిజనేతరులకు ఇళ్లు ఇస్తే ఏజెన్సీని అంతం చేసిన పార్టీగా కాంగ్రెస్ మిగిలిపోతుందన్నారు. ఎన్నికలకు ముందు ఆదివాసీల చట్టాలకు రక్షణగా నిలుస్తామన్న కాంగ్రెస్ నేడు ఏజెన్సీ చట్టాలకు తూ ట్లు పొడుస్తుందన్నారు. సమావేశంలో ఏఎస్పీ జిల్లా అధ్యక్షుడు వీసీ దొర, కార్యదర్శి నూపా సీతయ్య, నాయకులు కనక రాజు, సోలం రామారావు, సోంది మల్లు దొర తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆదివాసీ నాయకులు ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

అశ్వాపురంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమం

అశ్వాపురం, జూలై 13 (ఆంధ్రజ్యోతి): అశ్వాపురంలోని ఎస్‌కేటీ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 15నుంచి 20వతేదీ వరకు సీనియర్ ఆర్ట్‌ఆఫ్ లివింగ్ శిక్షకుడు దండు శ్రీనివాసరాజు,చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో దిఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపీనెస్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు రవిశంకర్ రూపొందించిన సుదర్శన క్రియ ద్వారా ఎన్నో మానసిక రుగ్మతలకు విముక్తి లభిస్తుందన్నారు. కార్యక్రమం ఉదయం 5 నుంచి 8, సాయంత్రం 6నుంచి 9గంటల వరకు ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9440137201, 9848533735నెంబర్లను సంప్రదించాలన్నారు.

సింగరేణి ఉద్యోగులకు.. కొత్త క్వార్టర్స్

రుద్రంపూర్ (సింగరేణి), జూలై 13 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులకు కొత్తక్వార్టర్స్ అందుబాటులోకి రానున్నాయి. శిథిలావస్థలో ఉన్న ఏళ్ల నాటి క్వార్టర్స్‌తో ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులకు యాజమాన్యం తీపి కబురు అందించింది. కొత్తగూడెం కార్పొరేట్, కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులకు రూ.354కోట్ల వ్యయంతో 643క్వార్టర్స్‌ను నిర్మించేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టింది. నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. సింగరేణి ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులకు మెరుగైన వసతి సదుపాయాలను కల్పించే ఉద్దేశ్యంతో సింగరేణి యాజమాన్యం గతేడాది కొత్త క్వార్టర్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టింది. కార్పొరేట్ పరిధిలోని రైటర్‌బస్తీ, బాబుక్యాంపు, బర్మాక్యాంపులో శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్‌ను కూల్చివేసి నూతన నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఇల్లెందు బంగ్లోష్ ఏరియాలో కూడా జనరల్ మేనేజర్లకు విశాలమైన భవన నిర్మాణాలను పూర్తి చేశారు. కొత్తగూడెం ఏరియాలోని 4ఇంక్లైన్, రుద్రంపూర్ ఏరియాలో ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మాణాన్ని వేగంగా కొనసాగిస్తున్నారు. కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా పరిధిలో ఎంఏ టైప్ క్వార్టర్స్ 133, ఎండి టైప్ క్వార్టర్స్ 252, ఎంబీ టైప్ క్వార్టర్స్ 96, ఎంసీ టైప్ క్వార్టర్స్ 156, ఎంఏ టైప్ క్వార్టర్స్ 24, కొత్తగూడెం, సత్తుపల్లిలో నూతన జనరల్ మేనేజర్ కార్యాలయాలను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఎంఏ టైప్‌కు సంబంధించిన 24క్వార్టర్లను పూర్తి చేసి అధికారులకు అప్పగించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి ఉద్యోగులకు నివాసాలను అందుబాటులోకి తెచ్చేలా సింగరేణి యాజమాన్యం పనులను వేగవంతం చేస్తోంది. క్వార్టర్స్ పనులు పూర్తయి రంగులు, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనులు కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. గతంలో ఉన్న క్వార్టర్స్ కంటే మెరుగ్గా ఉండేలా డిజైన్లు మార్చి ఉద్యోగులకు విశాలంగా ఉండేలా చర్యలు చేపట్టినట్టు సమాచారం. క్వార్టర్స్ ప్రాంతాల్లో పచ్చదనం అధికంగా ఉండేవిధంగా మొక్కలను నాటాలని, ఇందుకు ఇతర ప్రాంతాల నుంచి మొక్కలను తెచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడేలా కాలనీల్లో మరిన్ని మొక్కలు పెంచేలా సింగరేణి యాజమాన్యం వనమహోత్సవాలను నిర్వహిస్తోంది. వర్షాకాలంలో కార్మికులు, ఉద్యోగులు నివాస ప్రాంతాల్లోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటేందుకు చర్యలు చేపడుతున్నారు. కొత్తక్వార్టర్స్ అందుబాటులోకి వస్తే ఉద్యోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కార్మికనాయకులు పేర్కొంటున్నారు.



క్వార్టర్స్‌కు ఆధునిక యంత్రంతో కాంక్రీట్ చేస్తున్న దృశ్యం

డిసెంబరు నాటికి క్వార్టర్స్‌ను అందుబాటులోకి తెస్తాం..

ధనసరి వెంకటేశ్వర్లు, సివిల్ జీఎం



నూతనంగా నిర్మిస్తున్న క్వార్టర్స్‌ను డిసెంబరు నాటికి అందుబాటులోకి తెస్తాం. నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నాం. పనులను పూర్తి చేసి ఉద్యోగులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే కొన్ని క్వార్టర్స్‌ను ఆధీనంలోకి తీసుకుని ఉన్నతాధికారులకు కేటాయించాం. మిగతా వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేస్తున్నాం.

పర్‌ఫెక్షన్‌తో.. కన్విక్షన్!

(5వ పేజీ తరువాయి)

కేసుల్లోనూ ఇదే తరహాలో విచారణ కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ ఏడాది శిక్ష ఖరారైన కేసులు ఇలా..

● ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2021లో నమోదైన కేసులో ఇంటి బయట ఆడుకుంటున్న పన్నేండేళ్ల బాలికను మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి లైంగిక దాడికి పాల్పడిన ఇద్దరు నిందితులకు జీవితకాల కఠినకారాగార శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.2.10లక్షల జరిమానా విధిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి20న తీర్పు వెలువడింది.

● పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో యువతి హత్యకేసుకు సంబంధించి సత్తుపల్లికి చెందిన ఓ యువకుడికి జీవితఖైదుతోపాటు రూ.10వేలు జరిమానా విధిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 27న తీర్పు వెలువడింది.

● రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2022 నవంబరులో నమోదైన కేసుకు సంబంధించి ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారిపై లైంగికదాడికి పాల్పడిన సంఘటనలో ఓ యువకుడికి 20 సంవత్సరాల కఠినకారాగార శిక్షతో పాటు, రూ.50వేలు జరిమానా విధించారు.

● తిరుమలాయపాలెం మండలంలో భూమి గొడవలు, ఇతర తగాదాల నేపథ్యంలో మద్యంలో విషం కలిపి ముగ్గురి మృతికి కారణమైన వ్యక్తి జీవితకాలం శిక్ష విధిస్తూ తీర్పు వెలువడింది.

● కల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 2023లో పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తిని గొడ్డలితో నరికి చంపిన కేసులో ఇద్దరు నిందితులకి జీవితఖైదు విధిస్తూ తీర్పు వెలువడింది.

● తిరుమలాయపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2023లో కోర్టు వివాదంలో ఉన్న భూమికి దున్నుతున్న సందర్భంలో ఘర్షణ జరిగి ఒకరు మృతి చెందగా.. ఆ కేసులో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదుతోపాటు ఒక్కొక్కరికి రూ.5వేలు జరిమానా విధించారు.

● సత్తుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 2023లో నమోదైన పోక్సో కేసుకు సంబంధించి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.50వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువడింది.

● బోనకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో 2022లో నమోదైన కూతురిని హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వచ్చింది.

సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలకపాత్ర

- వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, జూలై 13 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): సమాజ అభివృద్ధి, సంక్షేమంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని, రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన టీయూడబ్ల్యుజే (ఐజేయూ) ఖమ్మం నగర మహాసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ జర్నలిస్టులు విలువలు పాటిస్తూ వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని, వాస్తవాలను ప్రజలకు అందించినప్పుడే మీడియా సంస్థలకు, జర్నలిస్టులకు విశ్వసనీయత ఉంటుందన్నారు. తన 40ఏళ్ల రాజకీయ జీవితంలో అన్ని సందర్భాల్లోనూ జర్నలిస్టులు చేదోడుగా నిలిచారంటూ జర్నలిస్టులతో తనుకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, ఇప్పటికే ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించమని కలెక్టర్‌ను ఆదేశించామన్నారు. అక్రిడిటేషన్, హెల్త్‌కార్డులు, ఇన్సూరెన్సు లాంటి పథకాల గురించి రాష్ట్రస్థాయిలో సమాచార శాఖ మంత్రి, ప్రభుత్వంతోనూ చర్చించి నిర్ణయం తీసుకుంటామని, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మంత్రిగా తాను ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించానని, అది తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. సీతారామ ఎత్తిపోతల ద్వారా ఉమ్మడిఖమ్మంజిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో సీతారామ నీటిని వదిలి పంటలు కాపాడుతున్నామన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తిపరంగా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నారని, కనీస వేతనాలు లేక.. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్నారని లేకుండా పనిచేస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. మీడియా, ప్రతినిధులపై జరుగుతున్న దాడులను నియంత్రించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. టీయూడబ్ల్యుజే (ఐజేయూ) నగర అధ్యక్షుడు మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మేయర్ పునుకొల్లు నీరజ, సంఘం జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు నలజాల వెంకటరావు, మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, నర్వనేని వెంకటరావు, స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కనకం సైదులు, చెరుకుపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నాయకుడు అప్పారావు తదితరులు ప్రసంగిస్తూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అంతకుముందు మంత్రి తుమ్మలకు స్తంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సొసైటీకి కేటాయించిన స్థలాన్ని అప్పగించాలని, నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టుల ఆరోగ్య సంక్షేమానికి ఒక పీఆర్వోను ఏర్పాటు చేయాలని వినతిపత్రాలు అందించారు.

నూతన కమిటీల ఎన్నిక

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఖమ్మం నగర మహాసభలో అధ్యక్షుడిగా చెరుకుపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జనార్దనాచారి, కోశాధికారిగా ఏలూరి వేణుగోపాల్, ప్రెస్‌క్లబ్ కమిటీ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అనుబంధ అధ్యక్షుడిగా నామా పురుషోత్తం, ప్రధాన కార్యదర్శిగా శీలం శ్రీనివాస్, కోశాధికారిగా కళ్యాణ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం నగర అధ్యక్షుడుగా గుండ్ల రాంబాబు, కార్యదర్శిగా కారుమంచి శ్రీనివాస్, కోశాధికారిగా వందనపు శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

వచ్చేది బీసీ రాజ్యమే..

భద్రాచలం, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో రాబోయేది బీసీల రాజ్యమేనని, దాన్ని ఎవరూ ఆపలేరని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం భద్రాచలంలో జరిగిన బీసీల సమరశంఖారావం సభకు హాజరైన ఆయన మాట్లాడారు. రాష్ట్రం రాక ముందు, వచ్చిన తరువాత బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం జనాబా దామాషా ప్రకారం దక్కటం లేదని, 60 మంది ఎమ్మెల్యేలు ఉండాల్సిన చోట 18మంది కూడా లేకపోవటం, అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఒక్క బీసీ ఎమ్మెల్యే, ఒక ఎంపీ కూడా లేకపోవటం సిగ్గుచేటని మండిపడ్డారు. బీసీలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బీసీల వాటా దక్కే వరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీయ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు పెంచడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బీసీల రిజర్వేషన్ పెంచితే కొన్ని రాజకీయ పార్టీలు కడుపు మంటతో వ్యతిరేకిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించే యోచనలో ఉన్నాయని.. దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు. బీసీల రిజర్వేషన్‌కు ఎవరు అడ్డొచ్చినా ఇక తొక్కుకుంటూ పోతామని ఆయన హెచ్చరించారు. బీసీలు రాజకీయ పార్టీలకు అతీతంగా సంఘటితమై ఓటు, సీటు మనదేనని ఆయన స్పష్టం చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ బీసీలకు తాను అండగా ఉంటానని, రాజకీయ ఎదుగుదలకు సహకరిస్తానన్నారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రమ్‌గౌడ్, కనకళ్ల శ్యాం కురమ, జిల్లా అధ్యక్షుడు అంకినీడు ప్రసాద్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ బుర్రా సోమేశ్వర్‌గౌడ్, కుడికేల సమ్మయ్య, బుడగం శ్రీనివాస్, బీసీ ఐక్య వేదిక భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బొలిశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే తెల్లం

రామయ్య చెంత.. కోట పులకింత

- రెండు సార్లు భద్రాచలం వచ్చిన కోట శ్రీనివాసరావు
- స్థానిక కళాకారులతో ఆయనది ప్రత్యేక అనుబంధం




రామాలయంలోని నిత్యకల్యాణ మండపం వద్ద కోట శ్రీనివాసరావు (ఫైల్)

భద్రాచలం, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావుకు భద్రాచలంతో ప్రత్యేక అనుబంధం ఉంది. రెండు సందర్భాల్లో రామయ్య దర్శనానికి వచ్చిన ఆయన.. స్వామివారిని సేవించి పులకించారు. ఈవిషయాన్ని ఆయా సందర్భాల్లో ఆయన తన మాటల్లో పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో కోటా శ్రీనివాసరావు మృతి చెందడంతో.. ఆయనతో అనుబంధం ఉన్న భద్రాద్రి కళాభారతి నిర్వాహకులు, కళాకారులు, కళాభిమానులు ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు. చివరిసారిగా 2016 మే 15న తన సోదరుడు, నటుడు కోట శంకర్‌రావు, పలువురు కుటుంబసభ్యులతో కలిసి ఆయన చివరి సారి భద్రాచలం వచ్చారు. ఆ సమయంలో స్థానిక విలేకరులతో మాట్లాడిన కోట రామయ్య దర్శనం తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఆ రోజున ఆదివారం కూడా కావడంతో మూలవరుల అభిషేకంలో కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా భద్రాద్రి రామయ్య దర్శనార్థం కోటా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు తమ ఆహ్వానం మేరకు వచ్చారని, వారికి ఆ సమయంలో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు భద్రాద్రి కళాభారతి వ్యవస్థాపక కార్యదర్శి అల్లం నాగేశ్వరరావు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. నవరసాలు పండించగల ఆ మహానటుడు మృతి చెందడం తెలుగు చలన చిత్రరంగానికి, నాటక రంగానికి తీరని లోటని ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోటా శ్రీనివాసరావు కుటుంబానికి వారు సానుభూతి తెలిపారు.

ఆకాశంలో బోడకాకర

- బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.350 వరకు
- రైతుబజార్‌లో కిలో రూ.280



ఖమ్మం మార్కెట్, జూలై 13(ఆంధ్రజ్యోతి): నగరంలో బోడకాకర ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో కిలో బోడకాకర రూ. 350 వరకు పలుకుతుండగా, రైతుబజార్లలో మాత్రం కిలో రూ.280 నుంచి రూ.300 వరకు ధర పలుకుతోంది. ప్రస్తుతం బోడకాకర సీజన్ ప్రారంభం కావడంతో ధరలు ఎక్కువగా ఉంటున్నాయని, కొద్ది రోజుల తరువాత కిలో రూ. 150కే లభించే అవకాశం ఉంటుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఏడాదికి ఒకే సారి కోతకు వచ్చే ఈ తీగ జాతీ పంటను తెగుళ్ళు, కోతుల బెడద, పెట్టుబడి ఖర్చులు ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో రైతులు చాలా తక్కువగా సాగు చేస్తుంటారు. దీంతో డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక ధరలు అధికంగా ఉంటాయని వ్యాపార నిపుణులు పేర్కొంటున్నారు. బోడకాకరను లోకల్ రైతులు అరకొరగా సాగు చేస్తున్న క్రమంలో ఉమ్మడి జిల్లా వినియోగదారులకు పూర్తిగా ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా రాష్ట్రంలోని దూర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడంతో రవాణా చార్జీల భారంతో ధరలు అధికంగా ఉంటున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

కార్మిక కార్యాలయం..

అలంకార ప్రాయం

- పెచ్చుమీరిన శ్రమదోపిడీ.. పేరుకే పరిమితమైన లేబర్ విభాగం
- అధికారుల అధికారాలు కుదింపు
- అసంఘటిత రంగ కార్మికులకు కరువైన రక్షణ



ఇల్లెందు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అంఘటిత రంగంలో పనులు చేస్తూ ఉపాధి పొందుతున్న కార్మికుల శ్రమ నిలువుదోపిడీకి గురవుతుంది. కార్మికుల రక్షణకు రూపొందించిన చట్టాలు అమలు చేసే యంత్రాంగం అరకొరగా ఉండటం, లేబర్ అధికారులకు అధికారాలను కుదించడం మూలంగా ప్రభుత్వ కార్మిక శాఖ అలంకార ప్రాయంగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ రకాల వర్తక వ్యాపార సంస్థల్లో, షాపులు, మాల్స్ ప్రయివేటు ఆసుపత్రులు మొదలుకొని నివాస గృహాల్లో వేలాది మంది స్త్రీ, పురుషులు జీవనోపాధి కోసం పనులు చేస్తూ పొట్టుపోసుకుంటున్నారు. వ్యాపార సంస్థలు బడా వ్యాపారులు విదిల్చే చందాల సొమ్ములతో మనుగడ సాగిస్తున్న కార్మిక సంఘాలు శ్రామికుల హక్కులు సంక్షేమం పేరిట మొక్కుబడి ఆందోళనలు చేయడం మినహా వారికి సాధించి పెట్టింది ఏమీ లేదని కార్మికులు వాపోతున్నారు. వర్తక వ్యాపార, మాల్స్‌లో ఆసుపత్రుల్లో ఉదయం 9గంటల నుంచి రాత్రి 10గంటల వరకు యువతి యువకులు, మహిళలు, పురుషులు పనులు చేస్తున్నా వారి శ్రమకు తగిన కనీస వేతనాలు లభించడం లేదు. ఖమ్మం కొత్తగూడెం లాంటి జిల్లా కేంద్రాలకు సుదూర ప్రాంతాల నుంచి నిత్యం రాకపోకలు సాగిస్తూ వేలాది మంది కార్మికులు సేల్స్‌బాయ్స్‌గా, సేల్స్ గర్ల్సగా గుమస్తాలుగా, కార్మికులుగా పనులు చేస్తున్నారు. పనికి తగిన వేతనాలు, సంక్షేమ చర్యలు లభించక శ్రమ దోపిడికి గురవుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కార్మికుల సంక్షేమానికి అసంఘటిత రంగంలో ప్రభుత్వం రూపొందించిన చట్టాలను అమలు చేయవలసిన లేబర్ అధికారుల తనిఖీ అధికారాలను పాలకులు తొలగించడంతో వర్తక వ్యాపార సంస్థల శ్రమ దోపిడి మరింత పెచ్చు మీరింది.

అధికారాలు లేక..

కార్మికుల సంక్షేమం కోసం పనికి తగిన వేతనాలు లభింప చేయడానికి, వారాంతపు సెలవులు మొదలుకొని పనిగంటలు పర్యవేక్షించడం, కార్మికుల హక్కులు కాపాడటం మహిళా కార్మికులను వివిధ రకాల వేధింపుల నుంచి కాపాడటం కోసం గతంలో ప్రభుత్వం లేబర్ డిపార్ట్‌మెంట్‌లను ఏర్పాటు చేసింది. వర్తక వ్యాపార సంస్థలు రాత్రి 9గంటల పిదప మూసివేయడం ఆదివారం సెలవుదినంగా అమలు చేయడం షాపులను తనిఖీ చేస్తూ వాటిల్లో పని చేస్తున్న కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలు పరిశీలించడం, గుమస్తాలు ఉద్యోగులకు ఎస్ (నియామక)ఫారాలు జారీచేయడం లాంటి చట్టబద్ధ అంశాలు అమలు జరుగుతున్నాయా లేదా.. అనే విషయాలపై కార్మిక శాఖ అధికారులు గతంలో రెగ్యులర్‌గా తనిఖీలు జరిపేవారు. చట్టాలు ఉల్లంఘించిన షాపుల యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిమానాలు విధించడం వంటి చర్యలకు పూనుకునే వారు. కాగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ అధికారులకు చెందిన పలు అధికారాలను తొలగించింది. అంతేకాక వర్తక వ్యాపార సంస్థలను ఆదివారం సైతం కొనసాగించడం, 365 రోజులు పనిదినాలుగానే పరిగణించడం, వర్తక వ్యాపార సంస్థలు షాపులను రెగ్యులర్‌గా కార్మిక శాఖ అధికారులు తనిఖీ చేసే అధికారాలను తొలగించింది. ఎవరైనా కార్మికుడు తనకు వ్యక్తిగతంగా అన్యాయం జరిగినట్లు యజమానిపై ఫిర్యాదు చేస్తేనే విచారణ జరిపే అధికారం అధికారులకు మిగిలింది. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు ప్రకారం వ్యాపార సంస్థల్లో పనిచేసే కార్మికులకు యజమానులు ఫారం నెం.26(ఉద్యోగ నియామక ఎస్ ఫారం) జారీ చేయాల్సి ఉంది. కానీ ఉమ్మడి జిల్లాలో వర్తక వ్యాపార సంస్థల్లో, మాల్స్‌లో, ప్రయివేటు ఆసుపత్రుల్లో ఫారం నెం.26 లేకుండానే పనులు చేస్తున్న దుస్థితి నెలకొంది. గతంలో వర్తక వ్యాపారులు తమ వ్యాపార సంస్థ నమోదులు కార్మికుల వివరాలతో అనుమతులు లేబర్ డిపార్ట్‌మెంట్ నుంచి పొందేవారు.

కాగా ఉమ్మడి రాష్ట్రం ముగింపు కాలం నుంచి షాపుల నమోదులు రెన్యూవల్స్ అధికారాలను కూడా కార్మిక శాఖ అధికారుల నుంచి తొలగించి యజమానులే నేరుగా మీ-సేవా కేంద్రాల ద్వారా వ్యాపార సంస్థలు లేబర్‌ల లైసెన్సులు, నమోదులు చేసుకునే అధికారం, ఏటా రెన్యూవల్స్ చేసుకునే అధికారాలు కల్పించారు. భవన నిర్మాణ కార్మికులు ఇతర అసంఘటిత రంగ కార్మికులు సైతం తమ పేర్ల రిజిస్ట్రేషన్‌లు రెన్యూవల్ పనులు సైతం మీ-సేవా కేంద్రాలకు అప్పగించడంతో లేబర్ ఆఫీసర్ల కార్యాలయాలు అలంకార ప్రాయంగా మారాయి.. 37 విభాగాల్లో అసంఘటిత రంగ కార్మికుల రక్షణ లేకుండా కనీస వేతనాలు చెల్లించకుండా అధిక పనిగంటలు, పనిభారాల్లో మగ్గిపోతున్న తమను పట్టించుకునే వారే కరువయ్యారని శ్రామికులు వాపోతున్నారు. లేబర్ అధికారుల అధికారాలకు గండి పడటంతో ప్రభుత్వ లేబర్ డిపార్ట్‌మెంట్ అలంకారప్రాయం గా మారింది.

ఉమ్మడి జిల్లాలో ఒకే ఒక్క వాహనం..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కార్మిక శాఖకు ఒకే ఒక్క వాహనం ఉండటం గమనార్హం. ఖమ్మం జిల్లా కేంద్రంగా ఉంటున్న రెండు జిల్లాల పర్యవేక్షణ అధికారిగా ఉన్న డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్(డీఎల్‌సీ)కు మాత్రమే వాహన సౌకర్యం ఉంది. మిగిలిన రెండు జిల్లాల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులు ఖమ్మం కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో ఉన్నప్పటికీ మధిర, సత్తుపల్లి, ఖమ్మం పట్టణాల్లో, మణుగూరు, భద్రాచలం, ఇల్లెందు కేంద్రాలుగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు (ఏఎల్‌వో) ఉన్నప్పటికీ వీరెవ్వరికీ వాహన సౌకర్యాలు లేవు. ఒకొక్క ఏఎల్‌వో సగటున 4 నుంచి 7 మండలాలు పర్యవేక్షించాల్సి ఉంటుంది. అంతేగాక ఒక్కో లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో ముగ్గురు సిబ్బంది. డీఎల్సీ కార్యాలయాల్లో 4గురు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఈ శాఖ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడం గమనార్హం. ఉమ్మడి జిల్లా వ్యాపితంగా అద్దె గృహాల్లోనే సహాయ లేబర్ ఆఫీసర్ల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. అధికారాలు కుదించిన పిదప కార్యాలయాల సిబ్బంది. అధికారులు అలంకార ప్రాయంగా మారిపోయారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలకు, క్లెయిముల విచారణకు గ్రామాలకు వెళ్లేందుకు వాహన సౌకర్యాలు లేకపోవడంతో కార్మిక అధికారులు పోలీసు అధికారులను ఆశ్రయిస్తూ వారి వాహనాల్లో ప్రయాణిస్తూ కాలం వెల్లబుచ్చుతున్నారు. వర్తక వ్యాపార సంస్థల్లో ప్రవేటు ఆసుపత్రుల్లో మాల్స్, షాపుల్లో ఉద్యోగ ఉపాధి భద్రత లేక యజమానుల దయాదాక్షిన్యాలపై బ్రతుకులు ఈడుస్తూ కనీస వేతనాలకు నోచుకోక పనిభారాలతో తల్లడిల్లుతున్న వేలాది మందిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గత పాలకులు తొలగించిన కార్మికశాఖ అధికారాలను మరింత పదునెక్కించి కార్మికశాఖ అధికారులకు జవసత్వాలు సమకూర్చాలని. కార్మికుల శ్రమ దోపిడిదారుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సి ఉందని కార్మికులు వాపోతున్నారు. అలంకారప్రాయంగా మారిన కార్మిక శాఖ అధికారులు ఉద్యోగులతో కూడిన లేబర్ డిపార్ట్‌మెంట్‌లను బలోపేతం చేయాలని, కార్మికులను ఆదుకోవాలని లేని యెడల లేబర్ డిపార్ట్‌మెంట్‌ల ఆవశ్యకత కనుమరుగవుతుందని కార్మికులు వివరిస్తున్నారు.

సాంబమూర్తికి ఉత్తమ కోచ్ అవార్డు

ఖమ్మం స్పోర్ట్స్, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా నుంచి తనదైన శైలిలో శిక్షణ ఇస్తూ ఎంతో మందిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నందుకు గాను జిల్లా టేబుల్ టెన్నీస్ సంఘం కార్యదర్శి, కోచ్ ఓలేటి సాంబమూర్తికి ఉత్తమ కోచ్ అవార్డు అభించింది. ఈమేరకు ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి పోటీల సందర్భంగా రాష్ట్ర టేబుల్ టెన్నీస్ అసోసియేషన్ బాధ్యులు ఆయనకు ఉత్తమ కోచ్ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ కోచ్ అవార్డు పొందిన సాంబమూర్తిని జిల్లా టేబుల్ టెన్నీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసాని విజయ్, ఉపాధ్యక్షుడు ఉప్పల్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు డాక్టర్లు కూరపాటి ప్రదీప్, జంగాల సునిల్‌కుమార్ ఇతర కార్యవర్గ సభ్యులు అభినందించారు. భవిష్యత్‌లో మరింత మంది క్రీడాకారులను తయారు చేయాలని ఆకాంక్షించారు.



అవార్డు అందుకుంటున్న సాంబమూర్తి

గిరిజనులకు మెరుగైన వైద్యసేవలందించండి

- డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్

చర్ల, జూలై 13 (ఆంధ్రజ్యోతి) వైద్యశాలలకు వచ్చే గిరిజనులకు మెరుగైన వైద్యసేవలందించాలని, తెలంగాణ ప్రభుత్వ, ప్రజా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్ సూచించారు. ఆదివారం చర్ల మండలంలో పర్యటించారు. ఉంజుపల్లి గ్రామంలో సబ్‌సెంటర్ ద్వారా ప్రజలకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. వైద్య సిబ్బంది స్థానికంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో క్యాంపులు, ఫీవర్ సర్వేలు చేపట్టాలని సూచించారు. అలాగే వైద్యశాల్లో ఉండే టీహబ్‌లపై అవగాహన కల్పించాలని, ప్రతీ ఒక్కరూ వాటిని వినియోగించుకునేలా చూడాలన్నారు. అనంతరం కొయ్యూరు వైద్యశాలను తనిఖీ చేశారు. రికార్డులు, ల్యాబ్, ఫార్మసీని పరిశీలించారు. వైద్యశాల వద్ద మొక్కలు నాటారు. వైద్య, సిబ్బంది, ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి, ఏవో మధువరన్, డాక్టర్లు చైతన్య, స్పందన, పుల్లా రెడ్డి, తేజశ్రీ, శ్రీధర్ ఉన్నారు.



మాట్లాడుతున్న రవీంద్రనాయక్

తండ్రిని ఇబ్బంది పెడుతున్న కొడుకుపై కేసు

వైరా,జూలై 13(ఆంధ్రజ్యోతి):మండలంలోని గౌండ్లపాలెంలో తండ్రిని ఇబ్బంది పెడుతున్న కొడుకుపై కేసు నమోదైంది. ఆదివారంరాత్రి వైరా ఎస్ఐ పి.రామారావు కేసు నమోదు చేశారు. గౌండ్లపాలెం గ్రామానికి చెందిన బొడ్డు బసవయ్యను కుమారుడు శ్రీనివాసరావు తండ్రి మంచి చెడులు పట్టించుకోకుండా వదిలి పెట్టడంతోపాటు తరచూ ఆయనను దూషిస్తూ భౌతిక దాడులకు పాల్పడుతున్నాడు. బసవయ్య భార్య కొన్ని సంవత్సరాల కిందట మృతి చెందింది. ఆ తర్వాత కుమారుడు శ్రీనివాసరావు పెడుతున్న ఇబ్బందులు ఇన్నిరోజులు భరించిన బసవయ్య ఆదివారం వైరా పోలీసులను ఆశ్రయించాడు. కుమారుడు శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేశాడు. దాంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

ఖమ్మంఖానాపురంహవేలి, జూలై13 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన ఖమ్మం నగరంలో ఆదివారం జరిగింది. మృతుడి బంధువుల వివరాల ప్రకారం.. నగరంలోని పాకబండ పార్కు సమీపంలో నివసించే ఉపేందర్ (28) నగరపాలక సంస్థలో పారుశుధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఆయన నివాసంలో కుట్టు మిషన్‌కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే క్రమంలో తీవ్ర విద్యుత్‌ఘాతానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అతడిని వెంటనే నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఉంది. ఈ ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని టూటౌన్ పోలీసులు తెలిపారు.

రేకుల షెడ్ దగ్ధం

దమ్మపేట, జూలై 13(ఆంధ్రజ్యోతి): సార్ట్‌సర్క్యూట్ కారణంగా రేకుల షెడ్ దగ్ధమైంది. ఈ ఘటన పట్వారిగూడెంలో ఆదివారం సాయంత్రం జరిగింది. శీతారాములు, భార్య ఇద్దరు కూలీ పనులకు వెళ్లారు. ఇంటి వద్ద ఐదేళ్ల కుమారుడు మాత్రమే ఉన్నాడు. స్థానికులు వెంటనే ఆర్పివేశారు. అప్పటికే ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా కాలిపోగా కట్టుబట్టలతో మిగిలిపోయారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇంటిని పరిశీలించి, రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

సహజీవనం చేస్తున్న వ్యక్తే కాలయముడు

- రూ.లక్ష సుపారీ ఇచ్చి ప్రియురాలిని హతమార్చిన వైనం
- ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం విక్రంనగర్‌లో కలకలం



హస్లీ (ఫైల్)

కొణిజర్ల, జూలై 13 (ఆంధ్రజ్యోతి): పిల్లలు పుట్టడం లేదన్న కారణంతో కట్టుకున్న భార్యను వదిలేశాడు. ఆ తర్వాత పెళ్లయి.. ఇద్దరు పిల్లలున్న, భర్తను వదిలేసిన మహిళతో పరిచయం పెంచుకుని ఆమెతో సహజీవనం ప్రారంభించాడు. ఇదే క్రమంలో మరో మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. సహజీవనం చేస్తున్న మహిళను, రెండో భార్యను ఒకే ఇంట్లో ఉంచి కాపురం చేస్తున్న క్రమంలో ప్రియురాలు, భార్య మధ్య వచ్చిన గొడవలతో విసుగు చెందాడు. దాంతో ఇద్దరిలో ఒకరిని అడ్డు తొలగించుకోవాలని భావించిన మదన్.. ఎప్పటికైనా హస్లీ, ఆమె కూతుళ్ల ద్వారా తనకు ఇబ్బందులు ఎదురవుతాయన్న భావనకొచ్చి.. ఆమెను అడ్డుతొలగించుకోవాలని పథకం పన్నాడు. ఇందుకోసం ఇద్దరు వ్యక్తులకు సుపారీ ఇచ్చి.. అనుకున్నట్లుగానే ఆమెను హతమార్చిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం విక్రంనగర్‌లో కలకలం రేపింది. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం టేకులతండాకు చెందిన భూక్యా మదన్‌కు ఏన్కూరు మండలానికి చెందిన మహిళతో సుమారు పదేళ్ల క్రితం వివాహమైంది. కానీ పిల్లలు పుట్టడం లేదన్న కారణంతో ఆమెను వివాహమాడిన నాలుగేళ్లకు విడాకులు ఇచ్చాడు. ఆ తర్వాత టేకులతండాకు చెందిన, అప్పటికే భర్తను వదిలేసి ఇద్దరు పిల్లలున్న భూక్యా హస్లీ (40)తో పరిచయం పెరిగింది. ఆ తర్వాత మదన్ ఆమెను తీసుకొచ్చి కొణిజర్ల మండలం విక్రంనగర్‌లోని బంధువుల ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఆరు సంవత్సరాలుగా వారి సహజీవనం కొనసాగుతుండగానే మూడేళ్ల క్రితం మదన్ కొణిజర్ల మండలంలోనే అబ్బుల్‌తండాకు చెందిన మరో మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. అనంతరం సహజీవనం చేస్తున్న మహిళ, రెండో భార్య ఇద్దరినీ ఒకే ఇంట్లో ఉంచి జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని నెలలుగా రెండో భార్యకు, సహజీవనం చేస్తున్న హస్లీకి మధ్య గొడవలు వస్తున్నాయి. వారిద్దరి మధ్య గొడవలు తారస్థాయికి చేరడంతో మదన్.. ఎలాగైనా హస్లీని అడ్డు తొలగించుకోవాలని భావించి.. ఓ పథకం రూపొందించాడు. ఈ నేపథ్యంలో కొణిజర్ల మండలంలోని బస్వాపురానికి చెందిన తమ్మిశెట్టి నరసింహరావు, కొణిజర్లకు చెందిన చల్లా నాగేశ్వరరావును సంప్రదించి.. హస్లీని హతమార్చేందుకు సహకరించాలని, అందుకు రూ.లక్ష సుపారీ కూడా ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరి మధ్య తరచూ గొడవలవుతున్నాయని, అందుకే తాను రెండో భార్యను చంపాలనుకుంటున్నానని హస్లీకి చెప్పిన మదన్.. ఆమెను చంపేందుకు మందును తీసుకొద్దామని నమ్మబలికి ఈనెల 6న హస్లీని ఓ కిరాయి ఆటోలో ఎక్కించుకున్నాడు. కొద్దిసేపటికి నరసింహరావు, నాగేశ్వరరావులను కూడా కొణిజర్ల వద్ద ఆటోలో ఎక్కించుకొని సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం కిష్టారం అడవుల వద్దకు తీసుకెళ్లాడు. కిరాయికివచ్చిన ఆటో అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత.. అడవిలో మందు దొరుకుతుందని చెప్పి హస్లీని చెట్లలోకి తీసుకెళ్లి బలవంతంగా విషాన్ని తాగించి.. గొంతునులిమి హత్య చేశారు. ఆ తర్వాత ఎవరికి వారు ఇళ్లకు వెళ్లిపోయారు. అయితే భర్త, ఇద్దరు కూతుర్లను వదిలి వచ్చిన తర్వాత కూడా హస్లీ కూతుళ్లకు తరచూ ఫోన్ చేస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటూ ఉంటోంది. కాగా తమ తల్లి నాలుగు రోజులుగా ఫోన్ చేయకపోవడంతో ఆందోళన చెందిన కూతుళ్లు ఆందోళనకు గురై.. తమ తల్లి నుంచి ఫోన్ రావడం లేదని, ఆచూకీ కూడా తెలియడం లేదంటూ ఈ నెల 11న కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన కొణిజర్ల పోలీసులు మదన్ కదలికలు, తీరుపై అనుమానం వచ్చి అదుపులోకి తీసుకుని విచారించగా.. తానే మరో ఇద్దరితో సుపారీ మాట్లాడుకొని హస్లీని పథకం ప్రకారం చంపానని మదన్ ఎస్ఐ సూరజ్ ఎదుట అంగీకరించాడు. అతడు చెప్పిన వివరాలతో ఎస్ఐ, తన సిబ్బంతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లగా అప్పటికే కుళ్లిన స్థితిలో ఉన్న హస్లీ మృతదేహాన్ని గుర్తించారు. మదన్‌తో పాటు నరసింహారావు, నాగేశ్వరరావులపై కేసునమోదు చేశామని, మదన్‌ను అదుపులోకి తీసుకోగా మిగిలిన ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉంటే ఆరు సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్న హస్లీ అప్పటికే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోగా.. ఆ విషయం తనకు తర్వాత తెలిసిందని, ఆమెకు పిల్లలు పుట్టరని తెలిసి మరో మహిళను రెండో వివాహం చేసుకున్నానని మదన్ పోలీసు విచారణలో చెప్పడం అనుమానాలకు తావిస్తోంది.

సీతారామ నుంచి సాగు నీరు విడుదల

ములకలపల్లి, జూలై13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పూసుగూడెం సీతారామ ప్రాజెక్టు లిప్టు ఇరిగేషన్ పంపుల ద్వారా దిగువ ప్రాంతాలైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులకు వ్యవసాయ అవసరాల కోసం సాగునీటిని విడుదల చేసినట్లు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. నియోజకవర్గంలో సుమారు 45 వేల ఎకరాలకు నీరు అందచేస్తామని తెలిపారు. వచ్చే జూన్ లక్షా38వేల ఎకరాలకు నీరు అందచేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో అర్చక సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 16వ తేదీ వరకు నిర్వహించే పంచకుండాత్మకచండీ కుబేర పాశుపతయాగ ఆహ్వానపత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, ఇరిగేషన్ డీఈ మోతీలాల్, ఎఈ గఫూర్, మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

ఖమ్మంరూరల్,జూలై13(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన ఘటనలో ద్విచక్రవాహనదారుడు మృతి చెందాడు. ఈ సంఘటన ఖమ్మం రూరల్ మండలం, చింతపల్లి స్టేజీవద్ద ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా గ్రామానికి చెందిన భానోత్ వీరకుమార్ (26) వంట మాస్టర్‌గా, ఖమ్మంలో ర్యాపిడో ట్యాక్సీ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. శనివారం రాత్రి డ్యూటీ చేశాడు. ఆదివారం ఉదయం తన ద్విచక్రవాహనంపై స్వగ్రామమైన చంద్రుతండాకు వెళుతున్నాడు. మార్గమధ్యలోని చింతపల్లి స్టేజీ వద్ద వరంగల్ నుంచి ఖమ్మం వైపు వస్తున్న లారీ అతివేగంగా వస్తూ ఆయన వాహనాన్ని ఢీకొట్టిందది. ఈప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వీరకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. అన్నం శ్రీనివాస్ మృతదేహాన్ని తనవాహనంలో పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని పెగళ్లపాడు రైల్వేఫ్లైవోవర్‌పై కారు,బైక్ ఢీకున్న ఘటనలో ఓవ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని మీనవోలు గ్రామానికి చెందిన పాస్టర్ నంద్రు వెంకటేశ్వర్లు అలియాస్ జ్ఞానప్రకాష్(55) బుల్లెట్‌పై ఎర్రుపాలెం నుంచి మీనవోలు వెళుతున్నాడు. పెద్ద గోపవరంగ్రామానికి చెందిన చెందిన శీలం శివరామకృష్ణారెడ్డి కారుతో ఎర్రుపాలెం వైపు మితిమీరిన వేగంతో వెళుతున్నాడు. ఈ క్రమంలో పెగళ్లపాడు రైల్వే బ్రిడ్జిపై ఈ రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో జ్ఞానప్రకాష్ అక్కడికక్కడే మృతిచెదాడు.ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. బుల్లెట్ మంటల్లో కాలిపోయింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

చెట్టును ఢీకొన్న ఆర్టీసీ బస్సు : పలువురికి గాయాలు

చింతలపూడి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా చింతలపూడి మండలం వెలగలపల్లి శివారు ఊరచెరువు సమీపంలో సత్తుపల్లి ఆర్టీసి డిపో బస్సు గోతుల కారణంగా అదుపు తప్పి చెట్టును ఢీకొంది. ఆదివారం ఉదయం ఈ సంఘటన జరిగింది. సత్తుపల్లి నుంచి ఉదయం ఏలూరు వెళ్తున్న ఈబస్సులో 30మంది ప్రయాణిస్తున్నారు. ఇందులో 13మందికి గాయాలయ్యాయి. నలుగురిని మెరుగైన చికిత్సకు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మిగిలిన వారు చింతలపూడి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగతా ప్రయాణీకులను వేరే బస్సులో తరలించారు.

సుబాబుల్ చేను ధ్వంసం

కారేపల్లి, జూలై13 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బాజుమల్లాయిగూడెంలో ఆదివారం భూవివాదంలో నేపథ్యంలో సుబాబుల మొక్కలను ధ్వంసం చేశారు. గ్రామానికి చెందిన పూసులూరి వెంకటేశ్వర్లుకు చెందిన 20కుంటల భూమిలో సుబాబులు సాగు చేపట్టారు. భూవివాదం నేపథ్యంలో ట్రాక్టర్‌తో ఇద్దరు తోటను ధ్వంసం చేశారు. రూ.50వేల నష్టం జరిగిందని బాధిత రైతు చెప్పారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన్నట్లు పుసలూరి వెంకటేశ్వర్లు తెలిపారు.


నాటు కోళ్ల చోరీపై పోలీసులకు ఫిర్యాదు

జూలూరుపాడు,జూలై 13(ఆంధ్రజ్యోతి): నాటుకోళ్లకు డిమాండ్ ఉండటం, అధిక ధర పలుకుతుండటంతో గుర్తు తెలియని వ్యక్తులు కోళ్లను చోరీ చేస్తున్నారు. ఈసంఘటన మండలంలోని అనంతారం, జూలూరుపాడు గ్రామాలలో చోటుచేసుకుంది. ఆదివారం జూలూరుపాడు పోలీస్‌స్టేషన్‌లో నాటుకోళ్ల ఫారం నిర్వాహకుడు మోదుగు ప్రభాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గుండెపుడి గ్రామానికి చెందిన నారా అన్వేష్ అనంతారం గ్రామంలో కోళ్లఫారాన్ని ఏర్పాటుచేశాడు.ఈనెల9న మధ్యాహ్నం ఆయన పని నిమిత్తం ఇంటికి వెళ్లాడు. గుర్తుతెలియని వ్యక్తులు కోళ్లఫారంలోకి చొరబడి రూ. 40వేలు విలువ చేసే ఖరీదైన కోడి పుంజులను ఎత్తుకెళ్లారు. జూలూరుపాడులోని సాయిబాబా ఆలయసమీపంలో ఉన్న మరో నాటుకోళ్ల ఫారంలోకి గుర్తుతెలియని యువకుడు చొరబడ్డాడు.ఈనెల12న మధ్యాహ్నం కోళ్లను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈక్రమంలో సీసీ కెమెరాలకు సంబంధించిన సైరన్ మోగడంతో పారిపోయాడు. నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

దళారులను నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దు

- ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు
- సింగరేణి జీఎం ప్రసాదరావు

రుద్రంపూర్,(సింగరేణి)జూలై 13(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో ప్రతిభ ఆధారంగానే ఉద్యోగ నియామకాలు జరుగుతాయని నిరుద్యోగులు దళారులను నమ్మి మోసపోవద్దని సింగరేణి విజిలెన్స్ జీఎం ప్రసాదరావు, రిక్రుట్‌మెంట్ జీఎం బెనడిక్ట్ నికోలస్ తెలిపారు. ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో అండర్ మేనేజరు ఇంటర్నల్ అభ్యర్థులకు రాత పరీక్షలను నిర్వహించారు. 33 పోస్టులకు 234మంది అభ్యర్థులకు హాలు టికెట్లు జారీ చేయగా 217మంది రాతపరీక్షలకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను జీఎంలు ప్రసాదరావు, బెనడిక్ట్ నికోలస్ పర్యవేక్షించారు. పూర్తి సీసీకెమెరాల నిఘా పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని, మెరిట్ ఆధారంగానే నియామకాలు ఉంటాయని అభ్యర్థులు ఎవరు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు వేణుగోపాలరావు,ప్రకాష్‌రావు, నాగేశ్వరరావు, వీరయ్య, గౌసుద్దీన్, సీనియర్ సెక్యూరిటి అధికారి జాకీర్ హుస్సేన్, కళాశాల ప్రిన్సిపాల్ చింతా శారద పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న బెనడిక్ట్ నికోలస్

సమ్మె కాలపు వేతనం చెల్లించాలి

ఖమ్మంఖానాపురంహవేలి, జూలై 13(ఆంధ్రజ్యోతి): గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయుల సమ్మె కాలపు వేతనం వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు పాల్గొని మాట్లాడారు. గురుకుల పాఠశాలల టైంటేబుల్‌ను మార్చాలని డిమాండ్ చేశారు. కామన్ డైట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. నూతన పీఆర్సీని 2023 నుంచి వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రంజాన్, పారుపల్లి. నాగేశ్వరరావు, నాయకులు వెంకన్న, రాంబాబు, షమీ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేరుస్తున్నాం

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి, జూలై13(ఆంధ్రజ్యోతి): ఎన్ని ఇబ్బందులున్నా ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసి చూపిస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గతంలో ఏప్రభుత్వం ఇవ్వని విధంగా సన్న వడ్లకు మద్దతు ధరతో పాటుగా రూ.500 బోనస్‌ను ఇస్తున్నామన్నారు. అర్హత కలిగిన పేదలకు రేషన్ కార్డులను సోమవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు మంత్రి చెప్పారు. మొదటి విడతలో 4.5లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసామని, పేదల సొంతింటి కల నిజం చేస్తున్నామన్నారు. దేశంలో ఏరాష్ట్రం ఇవ్వని విధంగా తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచామన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి,



మంగాపురంతండాలో మాట్లాడుతున్న మంత్రి

సంక్షేమం సమాంతరంగా నడుపుతున్నామన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

సుర్దేపల్లి నుంచి బోదులబండ వరకు రూ.2.50కోట్లతో నిర్మించనున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. సుర్దేపల్లి నుంచి కిష్టాపురం వరకు ఉన్న హైలెవల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రూ.35లక్షలు మంజూరు చేశారు. మంగాపురంతండా నుంచి నాచేపల్లి బాణాపురం రోడ్డు వరకు, కోనాయగూడెంలో అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. కోనాయగూడెం నుంచి ఆచార్లగూడెం రోడ్డు మరమ్మతులకు రూ.1.55 కోట్లు మంజూరు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్, నాయకులు వెన్నపూసల సీతారాములు, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, కడియాల శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు, జంగం లక్ష్మీనారాయణ, మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు, తేజావత్ కోటేశ్వరరావు, తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ మర్రి ఎర్రయ్య, ప్రత్యేకాధికారి రమేష్, ఎంఏఓ ఎం.రాధ, పీఆర్ ఎస్ఈ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రెడాయ్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా జయకిషోర్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వరరావు




జయకిషోర్, వెంకటేశ్వరరావు

ఖమ్మంఖానాపురంహవేలి,జూలై13(ఆంధ్రజ్యోతి):క్రెడాయ్ 2025-27 నూతన కమిటీని ఆదివారం సంస్థ కార్యాలయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా బండి. జయకిషోర్, ఎలక్ట్ అధ్యక్షుడిగా పెద్ది. కేశవరావు, ప్రధాన కార్యదర్శిగా చెరుకుమల్లి. వెంకటేశ్వరరావు, కోశాధికారిగా వేములపల్లి. నగేష్, వైస్ ప్రెసిడెంట్‌లుగా, వడ్లమూడి. గోపాలరావు, నంబూరి. ప్రసాద్, కమతం. కమల్, ఆవుల. నరసింహారావు, సరిపూడి. సతీష్, జాయింట్ సెక్రటరీలుగా ముక్క. వీరయ్యచౌదరి, తుల్లూరి. నాగేశ్వరరావు, మల్లెల. శ్రీనివాసరావు, వేమిరెడ్డి. మహింధర్‌రెడ్డి, మద్దలి. శిరీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులచే కొప్పు. నరేష్‌కుమార్ ప్రమాణస్వీకారం చేయించారు.

నేడు మంత్రి పొంగులేటి పర్యటన

తిరుమలాయపాలెం, జూలై13(ఆంధ్రజ్యోతి): మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలంలో సోమవారం పర్యటించనున్నట్టు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకరరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అజ్మీరతండాలో హైలెవల్ బ్రిడ్జి, జల్లేపల్లిలో బీటీ రోడ్డు నిర్మాణానికి, హైదరసాయిపేటలో పీఆర్‌రోడ్డుకు శంకుస్థాపన, అనంతరం సుబ్లేడులో సైడ్‌డ్రెయినేజీ నిర్మాణంకు శంకుస్థాపన, గిరిజన బాలుర నూతన హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేయనున్నారు.

అడ్డదిడ్డంగా రహదారులపై పనులు

ప్రశ్నించిన వారికి బెదిరింపులు



ఖమ్మం కార్పొరేషన్, జూలై13(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరం వైద్య హబ్‌గా మారిపోవటంతో ప్రధాన రహదారుల నుంచి సందుల్లోనూ నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రధాన వీధులు, రహదారులపై అడ్డంగా ఇనుప పిల్లర్లు పెట్టి నిర్మాణాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇదేమిటని ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారు. ఆదివారం ఇటువంటి సంఘటన ఖమ్మం నగరంలో చోటు చేసుకొంది. మాజీఎంపీ నామా నాగేశ్వరరావు నివాసం సమీపంలో ఓ ల్యాబ్‌లో అదనపు నిర్మాణాల కోసం రహదారికి అడ్డంగా ఇనుప పిల్లర్లు పెట్టి పనులు చేశారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిని బెదిరించారు. కొంతవాగ్వాదం జరిగింది. మునిసిపల్ అధికారులు స్పందించి రహదారులపై నిర్మాణ పనులు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పాఠ్యాంశాల్లో యోగా విద్యను ప్రవేశపెట్టాలి



మాట్లాడుతున్న వెంకట్

ఖమ్మంస్పోర్ట్స్, జూలై 13(ఆంధ్రజ్యోతి): కేజీ టూ పీజీ విద్యాబోధనలో భాగంగా అన్నితరగతుల పాఠ్యాంశాల్లో యోగా విద్యను ప్రవేశపెట్టాలని తెలంగాణ యోగా సంఘం అధ్యక్షుడు వెంకట్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం తెలంగాణ యోగా సంఘం ద్వితీయ రాష్ట్ర మహాసభను నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే యోగాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగా సేవకులను నియమించి వారి ద్వారా మారుమూల గ్రామాల వారికి తర్ఫీదు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలోయోగా సంఘం సెక్రెటరీ కోమాకుల సీతారాములు, శిక్షకులు వరలక్ష్మి, కల్పన, పంజాల ఐలయ్య, రమేష్, పిళ్ళే, హారిక, లక్షణ్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల దిష్టిబొమ్మ దహనం

ఖమ్మంసంక్షేమవిభాగం, జూలై13(ఆంధ్రజ్యోతి): దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను మతోన్మాదశక్తులు అడ్డుకుంటున్నాయని ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు ఇటికాల రామకృష్ణ ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం మతోన్మాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. హైదరాబాద్ బండ్లగూడలో పాలస్తీనాకు మద్దతుగా సంఘీభావంగా శాంతియుతంగా నిరసన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకులను ఆర్ఎస్ఎస్, బీజేపీ, బీజేవైఎం నాయకులు దాడులు చేయటం దుర్మార్గపు చర్యగా ఆరోపించారు. నాయకులు వంశీ, మనోజ్, లక్ష్మణ్; గోపీ, నరేశ్, రాకేష్, నరేందర్, పవన్, సాయి, వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ తల్లి జాతర



గంగమ్మతల్లి జాతరలో పాల్గొన్న యరగర్ల హన్మంతరావు

ఖమ్మంమార్కెట్, జూలై13(ఆంధ్రజ్యోతి): నగరంలో 29వ డివిజన్ సుందరయ్యనగర్‌లో ఆదివారం గంగమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించారు. జాతరలో యాదవ సంఘం నాయకులు భారీగా పాల్గొని బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు కోడి లింగయ్య, కార్పొరేటర్ కొప్పెర సరిత, ఉపేందర్, రెడ్డెబోయిన కన్నయ్య, నూకల ఐలయ్య, ఈర్ల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

నేటినుంచి 16 వరకు యాగం

ఖమ్మం ఖానాపురంహవేలి, జూలై 13(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ధూప,దీపనైవేద్య అర్చకసంఘం ఆధ్వర్యంలో సోమవారంనుంచి ఈనెల16 వరకు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి పంచకుండాత్మక చండీ,కుబేర పాశుపత యాగం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవర శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ యాగం హైద్రాబాద్‌లోని తుల్జాభవన్ ధర్మశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి 10 జిల్లాలలో ఉన్న సుమారు 6000ల మంది ధూపదీప నైవేద్య అర్చకులు పాల్గొంటారని తెలిపారు.

మండల కిసాన్ సెల్ అధ్యక్షుడిగా రమేశ్



మాట్లాడుతున్న శేఖర్‌గౌడ్

రఘునాథపాలెం, జూలై 13(ఆంధ్రజ్యోతి): రఘునాథపాలెం మండలం కిసాన్ సెల్ కమిటీని జిల్లా అధ్యక్షుడు మెక్కా శేఖర్ గౌడ్ ఆదివారం ప్రకటించారు. ఈ మేరకు ఖమ్మంలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో ఖమ్మం ఏఎంసీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు సమక్షంలో నియామక ప్రక్రియ పూర్తి చేశారు. మండల కిషాన్ సెల్ అధ్యక్షుడిగా రేమళ్ల రమేశ్(వేపకుంట్ల), ప్రధాన కార్యదర్శిగా తగరం రవీంద్ర, ఉపాధ్యక్షుడిగా కేలోత్ రామారావు(బూడిదంపాడు), భూక్యా శ్యామ్ బాబు(పంగిడి), బానోత్ వెంకన్న(వేపకుంట్ల), కార్యదర్శిగా పరిశేట్టి నరేశ్(చిమ్మపూడి)ను నియామకం చేశారు. మండలంలోని గ్రామశాఖలను ప్రకటించారు. త్వరలో గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ కన్వీనర్ వాంకుడోత్ దీప్లానాయక్ పాల్గొన్నారు.

గాయత్రీ,సెంచరీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఖమ్మంఖానాపురంహవేలి, జూలై 13(ఆంధ్రజ్యోతి): నగరంలోని గాయత్రీ డిగ్రీకళాశాలలో 2006-2009లో ఎంఎస్‌సీఎస్, ఎంపీసీ కోర్సులలో డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపేందరయ్య, సురేష్, అనుష, శ్రావంతి, భరత్, అనుదీప్‌రెడ్డి, వెంకటప్పయ్య పాల్గొన్నారు. నగరంలోని సెంచరీ పాఠశాలలో 2003లో పదో వరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం నగరంలోని ఓ హోటల్ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి గురువులు హజరై పూర్వ విద్యార్థులతో ఉన్న అనుభందాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంచరీ పాఠశాల కరస్పాండెంట్ డివిఎస్ ప్రభాకర్, గీతాంజలి పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



సెంచరీ పాఠశాల పూర్వ విద్యార్థులు

వైద్యశిబిరం విజయవంతం



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నేలకొండపల్లి, జూలై13 (ఆంధ్రజ్యోతి):నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి రావెళ్ళభవన్‌లో జరిగిన నెల నెలా ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. వైద్య శిబిరంలో 122మంది రోగులను వైద్యులు పరీక్షించారు. మధుమేహం, బీపీతో పాటుగా ఇతర సాధారణ రోగాలకు వైద్య సేవలందించారు. రూ.100లకే బీపీ, షుగర్ వ్యాధులకు మందులను అందించారు. డాక్టర్ కొల్లి అనుదీప్, ఎంబీబీఎస్, ఎండి(జనరల్ మెడిసిన్)డాక్టర్ యలమద్ది వినీషఎండి, న్యూరో ఫిజీషియన్‌లు వైద్య సేవలందించారు. మండలంలోని గ్రామీణ వైద్యులు సహకరించారు. ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కొప్పుల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ నెలనెలా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, సామాల మల్లికార్జున్, ఏలూరి కోదండరామారావు, షేక్.జమాల్, షేక్.అబ్దుల్ ,కట్టికోల వెంకన్న, వల్లంచెట్ల భాస్కరరావు, దండా సూర్యనారాయణ, ధీరావత్ నాగేశ్వరరావు, షేక్.రహీం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆషాఢ బోనాలు

ఖమ్మంఖానాపురంహవేలి,జూలై13 (ఆంధ్రజ్యోతి): ఆదివారం ఆషాఢమాస బోనాలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు అమ్మవార్ల ఆలయాలలో బోనాల వేడుకలు నిర్వహించారు. 47వ డివిజన్‌లోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో బోనాల వేడుకలు నిర్వహించారు. 47, 48, 49 డివిజన్లకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. 48వ డివిజన్ కార్పొరేటర్ తోట. గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో మూడు డివిజన్ల భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ మాటేటి. నాగేశ్వరరావు, తోట. రమేష్, డాక్టర్. లక్ష్మణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి...

ఖానాపురం యూపీహెచ్ కాలనీలోని పెద్దమ్మతల్లికి ఆశాఢ బోనాలు ఆదివారం సమర్పించారు. కాలనీలోని మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారని పెద్దమ్మతల్లి ఆలయ నిర్వాహకులు తెలిపారు.

శ్రీలక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి బోనాలు

కామేపల్లి: కామేపల్లి మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ అమ్మవారికి ఆదివారం బోనాలు సమర్పించారు. గ్రామంలో తిరమతమ్మ తల్లి భక్తులు బోనాలతో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పుచ్చకాయల కోటయ్య, వెంకటక్రిష్ణ, ప్రసాద్, క్రిష్ణ, అచ్చయ్య, ఉదయ్‌కిరణ్, రామారావు, శ్రీను, ముత్యం రామక్రిష్ణ, షావట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



48వ డివిజన్‌లో బోనాలతో బయలుదేరిన భక్తులు





46వ డివిజన్‌లో తోట రామారావు ఆధ్వర్యంలో బోనాలు,యూపీహెచ్ కాలనీలో, తాళ్లగూడెంలో తిరుపతమ్మ అమ్మవారికి బోనాలు

కల్లూరు కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ఎన్నడో?

పరిశీలనలో ఇద్దరు నాయకులు

కల్లూరు, జూలై13 (ఆంధ్రజ్యోతి): సంస్థాగతంగా కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని ఎంపికపై పార్టీ అధిష్టానం నేటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయని పరిస్థితి. దీంతో కల్లూరు కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపికపై గత మూడు నెలల క్రితం పలువురి పేర్లను రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పరిశీలకుడు నియోజకవర్గ నాయకత్వం ద్వారా సేకరించారు. కాని ఇంతవరకు సేకరించిన నలుగురి పేర్లలో ఎవరిని అధ్యక్షునిగా ఖరారు చేయలేదు. కల్లూరు మండలంలో కాంగ్రెస్ అధ్యక్షుడిగా గతంలో ఉన్న నాయకుడు బీఆర్ఎస్‌కు అనుకూలంగా అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేయడంతో అప్పటి నుంచి ఈ స్థానం ఖాళీగా ఉంది. అయితే గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కల్లూరు మండలం నుంచి కాంగ్రెస్ భారీ మెజార్టీ తెచ్చిపెట్టింది. ఇంత బలంగా ఉన్న పార్టీకి నాయకత్వం వహించేలా అధ్యక్షుడి అవసరం ఉంది. గ్రామాల్లో పార్టీ శ్రేణులను, కార్యర్తలను సమన్వయ పరిచే నాయకుడు అవసరం. పార్టీ పరంగా చేపట్టే ప్రతి కార్యక్రమానికి నాయకుడు లేనందున తాత్కాలికంగా వేరే వారు బ్యాధతలు చూస్తున్నారు. ఇప్పటి వరకు పార్టీ దిశ దశ చూపే నాయకుడు లేక పోవటంతో కల్లూరు మండలంలో కాంగ్రెస్ శ్రేణులను నియోజవర్గ స్థాయిలో నాయకుడు మార్గదర్శకంగా వ్యవహరించారు. తాజాగా కల్లూరు కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా అందిన సమాచారం ప్రకారం ప్రస్తుతం ఆ నలుగురిలో ఇద్దరి నాయకుల పేర్లు మాత్రమే పరిశీలినలో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. వారిలో మండలంలోని లింగాల గ్రామానికి చెందిన తక్కెళ్లపాటి ప్రసాద్‌తో పాటుగా యర్రబోయనపల్లి గ్రామానికి చెందిన పోట్రు అర్జునరావు పేర్లు అధ్యక్షుని ఎంపికకు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. త్వరలో కల్లూరు కాంగ్రెస్ అధ్యక్షుడిగా వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ నాయకత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. మరో వైపున కల్లూరు మండలం నుంచే రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం కూడ వహిస్తున్నారు. దీనికి తోడుగా మరో మంత్రి తుమ్మల కూడా గతంలో పలు దఫాలుగా సత్తుపల్లి నియోజవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన విషయం విధితమే. ఇలా రాజకీయంగా ప్రాముఖ్యత సంతరించుకున్న కల్లూరు మండంలో గ్రామ సాయిల్లో నాయకులను, కార్యకర్తలను సమైఖ్యతగా ఉండేలా నాయకత్వం వహించే నాయకుడిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణతో అందరికి ఆమోద యోగ్యంగా ఉండే నాయకుడని ఎంపిక చేస్తే పార్టీకి అన్ని విధాలుగా మేలు జరగుతుందని ఆ పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి

లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ మదన్‌మోహన్, మాజీ గవర్నర్ మురళీకృష్ణ

వైరా, జూలై13(ఆంధ్రజ్యోతి): ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు విద్యానైపుణ్యాలను పెంచుకోవాలని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదన్‌మోహన్, మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సూచించారు. వైరాలోని న్యూలిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో ఆదివారం ట్రైన్ దీ ట్రైనర్స్ వర్క్‌షాపును నిర్వహించారు. ఉన్నత లక్ష్యంతో యువ వికాస కార్యక్రమంలో భాగంగా లక్షలాదిమంది విద్యార్థులను కలిసి ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల ముందే విద్యార్థులు విద్యానైపుణ్యాలను పెంచాలనే ఉద్దేశ్యంతో ఈవర్క్‌షాపులను చేపట్టామని పేర్కొన్నారు. సమాజంలో అనేక చెడు వ్యసనాలతో విద్యార్థులు పక్కదారి పట్టి భవిష్యత్‌ను అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోటివేషన్ స్పీకర్లు మారోజు రమేష్, నండూరి సుబ్బారావు, సుదర్శన్ శిక్షణనిచ్చారు. జిల్లా కోఆర్డినేటర్ ఎర్రమాడ శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ నిర్వాహకులు పెనుగొండ ఉపేంద్రరావు, వై.బుచ్చిరామారావు, చెరుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు కందాళ పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నేలకొండపల్లి, జూలై13 (ఆంధ్రజ్యోతి): మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఆరెగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత కొమ్మినేని అనంతరామయ్య సతీమణి లక్ష్మీబాయమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. గువ్వలగూడెంలో తుళ్ళూరి భారతమ్మ కుటుంబాన్ని, నేలకొండపల్లిలో గొల్లమూడి కనకదుర్గ కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. రోడ్డుప్రమాదంలో గాయపడిన నేలకొండపల్లికి చెందిన పగిడికత్తుల రాంబాబును పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నాయకులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, శాఖమూరి సతీష్, కోటి సైదారెడ్డి, నంబూరి సత్యనారాయణ, కమదన ప్రవీణ్, షేక్.హుస్సేన్, మాదాసు ఆదాం, లింగం యలమంద తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఏన్కూరు, జూలై13(ఆంధ్రజ్యోతి): స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేసి తోటిమిత్రులు తమ సహృదయాన్ని చాటుకున్నారు. జూలూరుపాడు మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన బానోతు నెహ్రూకు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న 1991-92 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు ఖర్చుల నిమిత్తం రూ.30వేలను నెహ్రూ కుటుంబ సభ్యులకు అందించారు. నెహ్రూ ఏన్కూరు మండలం తిమ్మరావుపేట గ్రామంలోని హాస్టల్‌లో చదువుకున్నాడు. నెహ్రూతో కలిసి చదువుకున్న తిమ్మరావుపేటలోని తోటి మిత్రులు ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో కొనకంచి రామకృష్ణ, రమాదేవి, రజని, మోహన్‌రావు, బీమా, శివాజి, సీతయ్య, శ్రీను పాల్గొన్నారు.

ఏఎస్‌వోకు జాతీయ సేవా పురస్కారం

మధిరటౌన్, జూలై13(ఆంధ్రజ్యోతి): మధిరలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పని చేస్తున్న కొత్తా వెంకటేశ్వరరావుకు మాజీ ప్రధాని పీవీ. నరసింహారావు జాతీయ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డుల వారు తెలుగు జాతి గర్వించే నందమూరి తారక రామారావు, పీవీ నరసింహారావుల శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ అవార్డును అందజేశారు.

నేడు చింతకానిలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

చింతకాని, జూలై 13(ఆంధ్రజ్యోతి): చింతకాని మండలంలో నేడు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించనున్నారు. తొలుత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయనున్నారు. అనంతరం మధిర నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలను ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసే సభలో ప్రసంగించనున్నట్లు మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులు బలోపేతం

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్రా శ్రీనివాసరావు
- ముగిసిన రాజకీయ శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న యర్రా శ్రీనివాసరావు

ఖమ్మంసంక్షేమ విభాగం, జూలై 13 (ఆంధ్రజ్యోతి):ప్రపంచవ్యాప్తంగా పెత్తదానితరం పెరగటం, అమెరికా అహంకారం రోజు రోజుకు పెరుగుతుండటంతో ప్రపంచ వ్యాప్తంగా తిరిగి కమ్యూనిస్టులు బలోపేతమవుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్రా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఖమ్మంలో రెండు రోజులు పాటు జరిగిన ఖానాపురం హవేలి, రఘునాథపాలెం, ఖమ్మంవన్ టౌన్, టూ టౌన్ రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. యర్రా శ్రీనివాసరావు, నర్రా రమేశ్ విడివిడిగా తరగతులు నిర్వహించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న విదేశీ విద్యార్థులపై అనేక ఆంక్షలు పెట్టారని ఆరోపించారు. ఎంతో మంది నిరుద్యోగులకు బేడీలు వేసి తిరిగి వాళ్ల దేశాలకు వెళ్లేలా చేశారని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతతత్వ రాజకీయాలు ప్రోత్సహిస్తూ కాలం వెళ్లదిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోను అమలు చేయటంలో విఫలం చెందిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపై ఉద్యమాలు చేసి పరిష్కారం చేసేందుకు క్యాడర్ కృషి చేయాలన్నారు. డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, ఎస్‌కే నాగుల్‌మీరా, బోడపట్ల సుదర్శన్ పాల్గొన్నారు.

ఘనంగా ఆషాఢ బోనాలు



శాకాంబరిమాతగా కోటమైసమ్మతల్లి

వైరా, జూలై 13 (ఆంధ్రజ్యోతి): వైరాలోని ద్వారకానగర్‌లో ఆదివారం శ్రీకృష్ణ పాల పోచమ్మతల్లి బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ బోనమెత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ద్వారకానగర్‌లోని యాదవ యూత్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా శ్రీకృష్ణ పాలపోచమ్మతల్లి బోనాల వేడుకను నిర్వహిస్తున్నారు. వైరా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ దొడ్డా పుల్లయ్య, కాంగ్రెస్ నాయకులు బొళ్ల గంగారావు, ప్రతిభారెడ్డి, పమ్మి అశోక్, మూడుముంతల గంగరాజు, వాడపల్లి రామారావు, పెద్దప్రోలు లక్ష్మయ్య, వీరంశెట్టి సీతరాములు, తోటకూర గోపి, ఐవీ.నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

కారేపల్లి, జూలై13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో గల శ్రీకోటమైసమ్మతల్లి ఆషాడమాసం పురష్కరించుకొని ఆలయ నిర్వాహకులు ఆదివారం అమ్మవారిని 56రకాల కురగాయలు, పండ్లతో అలంకరించారు. అమ్మవారిని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దర్శనం చేసుకున్నారు.

కారేపల్లి, జూలై13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కారేపల్లి క్రాస్‌రోడ్డులో ఆదివారం గ్రామదేవత ఎర్రమతల్లికి గ్రామస్థులు బోనాలు సమర్పించారు. ఆషాడమాసం సందర్భంగా ఆలయాన్ని మామిడితోరణాలతో అలంకరించారు. అనంతరం అమ్మవారికి పూజారి ప్రకాష్ ఆధ్వర్యంలో అభిషేకాలు, కుంకుమ పూజాలు చేశారు. అభిషేకాలు అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు.

తల్లాడ, జూలై13(ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలం నరసింహారావుపేట గ్రామంలో ఆదివారం మొక్కపోచమ్మ తల్లి బోనాలు జాతర ఘనంగా జరిగింది. ఆషాడమాసం ఆదివారం సందర్భంగా బోనాల జాతర నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బోనాలతో ప్రత్యేకంగా ట్రాక్టర్‌పై ప్రభలతో ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహించారు. స్థానిక కాటన్ పార్కులోని మొక్కపోచమ్మ దేవాలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

చింతకాని, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఆశాడ మాసం పురస్కరించుకుని మండల పరిధిలోని నేరడ గ్రామంలో గుర్జుమైసమ్మ తల్లి బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు, మట్టా రవి, షేక్ దస్తగిరి, బండి నాగేష్, మట్టా నరేష్, పగిళ్లపల్లి శంకర్ పాల్గొన్నారు.



వైరాలో బోనమెత్తుకున్న డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్



చింతకానిలో...



తల్లాడలో....



కారేపల్లిలో...

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కారేపల్లి, జూలై13(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని భాగ్యనగర్‌తండాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 45 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేశారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఏనమ్మకంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారో, అదే నమ్మకంతో వారి ఆశలకు అనుగుణంగా అందరి అభివృద్ధి కోరుకుంటూ ఇందిరమ్మ పాలన కొనసాగిస్తున్నాం అని అన్నారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మురళీకృష్ణ

వైరా, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు విద్యానైపుణ్యాలను పెంచుకోవాలని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదన్‌మోహన్, మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సూచించారు. వైరాలోని న్యూలిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో ఆదివారం ట్రైన్ దీ ట్రైనర్స్ వర్క్‌షాపును నిర్వహించారు. ఉన్నత లక్ష్యంతో యువ వికాస కార్యక్రమంలో భాగంగా లక్షలాదిమంది విద్యార్థులను కలిసి ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల ముందే విద్యార్థులు విద్యానైపుణ్యాలను పెంచాలనే ఉద్దేశ్యంతో ఈ వర్క్‌షాపులను చేపట్టామని పేర్కొన్నారు. సమాజంలో అనేక చెడు వ్యసనాలతో విద్యార్థులు పక్కదారి పట్టి భవిష్యత్‌ను అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోటివేషన్ స్పీకర్లు మారోజు రమేష్, నందూరి సుబ్బారావు, సుదర్శన్ శిక్షణనిచ్చారు. జిల్లా కోఆర్డినేటర్ ఎర్రమాడ శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ నిర్వాహకులు పెనుగొండ ఉపేంద్రరావు, వై.బుచ్చిరామారావు, చెరుకూరి శ్రీనివాసరావు, ఉండ్రు శ్యాంబాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సండ్ర పరామర్శ

కల్లూరు, తల్లాడ, జూలై13 (ఆంధ్రజ్యోతి) కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. కల్లూరులో విశ్రాంత ఉపాధ్యాయుడు మోదుగు జమలయ్య కుమారుడైన శశిధర్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తూ ఇటీవల అనారోగ్యానికి గురికాగా కుటుంబ సభ్యులు స్వదేశానికి తీసుకోరాగా పరిస్థితి విషమించి శశిధర్ మృతి చెందాడు. ఈ సమాచారంతో మాజీ ఎమ్మెల్యే సండ్ర శశిధర్ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లక్ష్మీపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు పలగాని శ్రీరంగం మాతృమూర్తి నాగేశ్వరమ్మ ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపం తెలిపారు. ఇదిలా ఉండగా తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో కూడా ఇటీవల రోడు ప్రమాదంలో మృతి చెందిన హోంగార్డు రఘుపతి కుటుంబాన్ని పరామర్శించారు, చిత్రపటినికి పూల మాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, మేకల కృష్ణ, పోట్రూ కిరణ్, కొరకొప్పు ప్రసాద్, నందిగం ప్రసాద్, కళ్యాణపు కిషోర్ తదితరులు ఉన్నారు.



శశిధర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర

సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

▸▸ పార్టీ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు

మధిర రూరల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మధిరలో ఈనెల 19,20తేదీల్లో సీపీఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు జరుగనున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ఆదివారం మధిరలో జరిగిన సీపీఐ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతుకగా సీపీఐ మారిందన్నారు. మధిరలో జరిగే మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై మహాసభల్లో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభల విజయవంతానికి ఆర్థిక సహాయసహకారాలు తీసుకోవాలని, ప్రజలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా నాయకుడు జమ్ముల జితేందర్‌రెడ్డి, బెజవాడ రవిబాబు, పూట్ల కొండలరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, ఎంఏ.రహీం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాగం హేమంతరావు

యూటీ నిర్మాణంలో జాప్యానికి బాధ్యత వహించాలి

▸▸ తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

బోనకల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): సాగర్ ఎడమ కాలువ యూటీ నిర్మాణంలో జరుగుతున్న జాప్యానికి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు బాధ్యత వహించాలని తెలంగాణా రైతుసంఘ జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. మండలంలోని జానకీపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టును పాలేరు జలాశయానికి అనుసందానం చేయకపోతే ప్రత్యక్ష అందోళనకు దిగుతామని హెచ్చరించారు. సాగర్ యూటీ నిర్మాణ పనుల నిర్వహణకు టెండర్లు పిలవకపోవడం శోచనీయమన్నారు. వ్యవసాయ సీజన్లో సాగర్ నీటి సరఫరా ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున తక్షణమే యూటీ నిర్మాణ పనులకు టెండర్లను పిలవాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ పనులు ప్రారంభించి ఖమ్మం జిల్లాలో రెండు మండలాలకు సాగునీరు అందించే ప్రయత్నం చేసిన మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. బోనకల్ మండలంలో పామాయిల్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతుసంఘ నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు, కిలారు సురేష్, పాపినేని రాంనర్సయ్య, హన్మంతరావు, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బొంతు రాంబాబు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన

సత్తుపల్లి నాయకులు



రామచంద్రరావును సన్మానిస్తున్న సత్తుపల్లి బీజేపీ నాయకులు

సత్తుపల్లి, జూలై13 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావును సత్తుపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సికిందరాబాద్‌లోని గురుద్వార్ వద్ద ఆయన్ను కలిసి ఘనంగా సన్మానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఈసారి రాష్ట్రంలో బీజేపీ అధికారంలో వచ్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని రామచంద్రరావు కోరినట్లు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు తెలిపారు. ఆయన్ను కలిసిన వారిలో నాయకులు భాస్కర్ల వీరంరాజు, నాయుడు రాఘవరావు, పడిగల మధుసూదన్‌రావు, బొర్రా నరసింహారావు, బానోతు విజయ్, పాలకొల్లు శ్రీనివాస్, మట్టా ప్రసాద్, మందా శివ, బండి ఆంజనేయులు, మృత్యుంజయరావు, నాగరాజు, రాంబాబు పాల్గొన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులు బలోపేతం

▸▸ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్రా శ్రీనివాసరావు



మాట్లాడుతున్న యర్రా శ్రీనివాసరావు

ఖమ్మంసంక్షేమ విభాగం, జూలై 13 (ఆంధ్రజ్యోతి):ప్రపంచవ్యాప్తంగా పెత్తదానితరం పెరగటం, అమెరికా అహంకారం రోజు రోజుకు పెరుగుతుండటంతో ప్రపంచ వ్యాప్తంగా తిరిగి కమ్యూనిస్టులు బలోపేతమవుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్రా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఖమ్మంలో రెండు రోజులు పాటు జరిగిన ఖానాపురం హవేలి, రఘునాథపాలెం, ఖమ్మంవన్ టౌన్, టూ టౌన్ రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. యర్రా శ్రీనివాసరావు, నర్రా రమేశ్ విడివిడిగా తరగతులు నిర్వహించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న విదేశీ విద్యార్థులపై అనేక ఆంక్షలు పెట్టారని ఆరోపించారు. ఎంతో మంది నిరుద్యోగులకు బేడీలు వేసి తిరిగి వాళ్ల దేశాలకు వెళ్లేలా చేశారని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతతత్వ రాజకీయాలు ప్రోత్సహిస్తూ కాలం వెళ్లదిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోను అమలు చేయటంలో విఫలం చెందిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపై ఉద్యమాలు చేసి పరిష్కారం చేసేందుకు క్యాడర్ కృషి చేయాలన్నారు. డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, ఎస్‌కే నాగుల్‌మీరా, బోడపట్ల సుదర్శన్ పాల్గొన్నారు.

నేడు చింతకానిలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

చింతకాని, జూలై 13(ఆంధ్రజ్యోతి): చింతకాని మండలంలో నేడు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించనున్నారు. తొలుత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయనున్నారు. అనంతరం మధిర నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలను ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసే సభలో ప్రసంగించనున్నట్లు మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



మిత్రుడికి ఆర్థికసాయం అందిస్తున్న తోటి స్నేహితులు

ఏన్కూరు, జూలై13(ఆంధ్రజ్యోతి): స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేసి తోటిమిత్రులు తమ సహృదయాన్ని చాటుకున్నారు. జూలూరుపాడు మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన బానోతు నెహ్రూకు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న 1991-92 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు ఖర్చుల నిమిత్తం రూ.30వేలను నెహ్రూ కుటుంబ సభ్యులకు అందించారు. నెహ్రూ ఏన్కూరు మండలం తిమ్మరావుపేట గ్రామంలోని హాస్టల్‌లో చదువుకున్నాడు. నెహ్రూతో కలిసి చదువుకున్న తిమ్మరావుపేటలోని తోటి మిత్రులు ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో కొనకంచి రామకృష్ణ, రమాదేవి, రజని, మోహన్‌రావు, బీమా, శివాజి, సీతయ్య, శ్రీను పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణం సమ్మతమే

▸▸ క్రీస్తు సంఘ సభ్యులు



ఎన్టీఆర్ నగర్‌లో మాట్లాడుతున్న క్రీస్తు సంఘ సభ్యులు

సత్తుపల్లిరూరల్, జూలై13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని చర్చీ ఆవరణలో నిర్మించుకునేందుకు తమకు సమ్మతమేనని ఎన్టీఆర్‌నగర్‌లోని క్రీస్తుసంఘ సభ్యులు చెప్పారు. ఆదివారం చర్చిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్రీస్తుసంఘ సభ్యులమని చెప్పుకుంటూ తప్పుడు ప్రకటనలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్, కొత్తపల్లి ప్రభాకర్, నూతక్కి నవకుమార్, జొన్నలగడ్డ కుమార్‌రాజా, కనకపూడి నాగార్జున, కంటిపూడి వెంకటేశ్వరరావు, గద్దల ప్రభుదాసు, రావూరి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

మధిర ఏఎస్‌వోకు జాతీయ సేవా పురస్కారం

మధిరటౌన్, జూలై13(ఆంధ్రజ్యోతి): మధిరలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పని చేస్తున్న కొత్తా వెంకటేశ్వరరావుకు మాజీ ప్రధాని పీవీ. నరసింహారావు జాతీయ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డుల వారు తెలుగు జాతి గర్వించే నందమూరి తారక రామారావు, పీవీ నరసింహరావుల శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ అవార్డును అందజేశారు. సామాజిక సేవా రంగంలో విశిష్ట కృషి చేసినందుకు వెంకటేశ్వరరావుకు ఈ అవార్డును అందచేశారు. అవార్డు అందకున్న వెంకటేశ్వరరావును పలువురు వార్డెన్లు అబినందించారు.



పురస్కారాన్ని అందుకుంటున్న వెంకటేశ్వర్లరావు

కల్లూరు కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ఎన్నడో?

▸▸ పరిశీలనలో ఇద్దరు నాయకులు

కల్లూరు, జూలై13 (ఆంధ్రజ్యోతి): సంస్థాగతంగా కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని ఎంపికపై పార్టీ అధిష్టానం నేటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయని పరిస్థితి. దీంతో కల్లూరు కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపికపై గత మూడు నెలల క్రితం పలువురి పేర్లను రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పరిశీలకుడు నియోజకవర్గ నాయకత్వం ద్వారా సేకరించారు. కాని ఇంతవరకు సేకరించిన నలుగురి పేర్లలో ఎవరిని అధ్యక్షునిగా ఖరారు చేయలేదు. కల్లూరు మండలంలో కాంగ్రెస్ అధ్యక్షుడిగా గతంలో ఉన్న నాయకుడు బీఆర్ఎస్‌కు అనుకూలంగా అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేయడంతో అప్పటి నుంచి ఈ స్థానం ఖాళీగా ఉంది. అయితే గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కల్లూరు మండలం నుంచి కాంగ్రెస్ భారీ మెజార్టీ తెచ్చిపెట్టింది. ఇంత బలంగా ఉన్న పార్టీకి నాయకత్వం వహించేలా అధ్యక్షుడి అవసరం ఉంది. గ్రామాల్లో పార్టీ శ్రేణులను, కార్యర్తలను సమన్వయ పరిచే నాయకుడు అవసరం. పార్టీ పరంగా చేపట్టే ప్రతి కార్యక్రమానికి నాయకుడు లేనందున తాత్కాలికంగా వేరే వారు బ్యాధతలు చూస్తున్నారు. ఇప్పటి వరకు పార్టీ దిశ దశ చూపే నాయకుడు లేక పోవటంతో కల్లూరు మండలంలో కాంగ్రెస్ శ్రేణులను నియోజవర్గ స్థాయిలో నాయకుడు మార్గదర్శకంగా వ్యవహరించారు.

తాజాగా కల్లూరు కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా అందిన సమాచారం ప్రకారం ప్రస్తుతం ఆ నలుగురిలో ఇద్దరి నాయకుల పేర్లు మాత్రమే పరిశీలినలో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. వారిలో మండలంలోని లింగాల గ్రామానికి చెందిన తక్కేళ్లపాటి ప్రసాద్‌తో పాటుగా యర్రబోయనపల్లి గ్రామానికి చెందిన పోట్రు అర్జునరావు పేర్లు అధ్యక్షుని ఎంపికకు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. త్వరలో కల్లూరు కాంగ్రెస్ అధ్యక్షుడిగా వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ నాయకత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

మరో వైపున కల్లూరు మండంలం నుంచే రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం కూడ వహిస్తున్నారు. దీనికి తోడుగా మరో మంత్రి తుమ్మల కూడా గతంలో పలు దఫాలుగా సత్తుపల్లి నియోజవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన విషయం విధితమే. ఇలా రాజకీయంగా ప్రాముఖ్యత సంతరించుకున్న కల్లూరు మండంలో గ్రామ సాయిలో నాయకులను, కార్యకర్తలను సమైఖ్యతగా ఉండేలా నాయకత్వం వహించే నాయకుడిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణతో అందరికి అమోదయోగ్యంగా ఉండే నాయకుడని ఎంపిక చేస్తే పార్టీకి అన్ని విధాలుగా మేలు జరగుతుందని ఆ పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

